PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 131 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శుక్రవారం 08 మే 2026


## చలో పరేడ్ గ్రౌండ్స్ మోదీ సభను విజయవంతం చేద్దాం



3లో

## పేదరికాన్ని జయించి 'డాక్టర్' అయిన చైతన్య సాయి



3లో

# రాజ్యాంగేతర శక్తిగా తమిళ గవర్నర్ వ్యవహారం

- ప్రజాతీర్పును గౌరవించకపోవడం అవమానం
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మండిపాటు



**హైదరాబాద్,మే 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకేను ప్రజలు గెలిపిస్తూ తీర్పు ఇచ్చారని.. దానిని ఆ రాష్ట్ర గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ అగౌరవపరుస్తున్నారని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్న తమిళనాడు గవర్నర్.. ప్రజా తీర్పును గౌరవించాలని స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం తమిళనాడులో చోటు చేసుకున్న తాజా పరిణామాలపై గురువారం హైదరాబాద్‌లో విలేకర్లతో టీ పీసీసీ చీఫ్ మాట్లాడారు. 108 స్థానాలు గెలిచి సింగిల్ లా÷-జ్గ÷స్ట్ పార్టీగా అవతరించిన టీవీకేను ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించక పోవడం దురదృష్టకరమని మహేశ్ కుమార్ గౌడ్ అభివర్ణించారు. గవర్నర్ తీరు రాజ్యాంగ స్ఫూర్తిని సమాధి చేసేదిగా ఉందన్నారు. గవర్నర్ తీసుకుంటున్న ఈ నిర్ణయాలు.. ఢిల్లీలో బీజేపీ హైకమాండ్ నుంచి వస్తున్నాయనే అనుమానం తనకు కలుగుతుందన్నారు. సింగిల్ లా÷-జ్గ÷స్ట్ పార్టీకి అవకాశమివ్వాలని సర్కారియా కమిషన్‌తోపాటు ఎస్ఆర్ బొమ్మై కేసులో సుప్రీంకోర్టు తీర్పులు స్పష్టంగా చెబుతున్నాయని ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మిగతా2లో...



## పదేళ్లలో గ్లోబల్ సిటీగా హైదరాబాద్

- భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు
- అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించేలా అభివృద్ధి
- 'నాస్కామ్ జీసీసీ సమ్మిట్ 2026'లో మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్,మే 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** అంతర్జాతీయ పెట్టుబడులను భారీగా ఆకర్షించేలా... పదేళ్లలో హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మహా నగరాల అభివృద్ధిలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించేలా... భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తోందని వివరించారు. మిగతా2లో...


## దూసుకొస్తున్న ద్రోణి.. రెండు తెలుగు రాష్ట్రాలకు వర్షసూచన..!



**అమరావతి,మే 7 (పిసిడబ్ల్యూ న్యూస్):**భానుడి భగభగలతో అల్లాడుతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ శుభవార్త చెప్పింది. కర్ణాటక నుంచి రాయలసీమ, తెలంగాణ మీదుగా ఏర్పడిన ద్రోణి ప్రభావంతో రానున్న మూడు రోజులపాటు రెండు రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ వాతావరణ మార్పులవల్ల గత కొన్ని రోజులుగా నమోదవుతున్న గరిష్ఠ ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గి వాతావరణం చల్లబడే అవకాశం ఉందని తెలిపింది.ఇక తెలంగాణ విషయానికి వస్తే.. ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ, మెదక్, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఎక్కువగా ఉంది. ఈ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతోపాటు బలమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అకాలవర్షాల నేపథ్యంలో ఉరుములు సంభవించే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బయట తిరగవద్దని అధికారులు సూచించారు.ఆంధ్రప్రదేశ్‌లో కూడా దీని ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. తీర ప్రాంతాల్లో ఉరుములతో కూడిన జల్లులు పడవచ్చని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. ముఖ్యంగా రైతులు కోతకు వచ్చిన పంటలను కాపాడుకోవడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ధాన్యం తడవకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులు సూచించారు.

## ముగ్గురి ప్రాణాలు తీసిన ఈత సరదా

- హల్దీ వాగులో మునిగి ముగ్గురు యువకుల దుర్మరణం



**సిద్దిపేట,మే 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** సిద్దిపేట జిల్లా వర్గల్ మండలంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. సరదాగా ఈతకు వెళ్లిన ముగ్గురు యువకులు హల్దీ వాగులో మునిగి ప్రాణాలు కోల్పోయిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఒక శుభకార్యానికి హాజరై, ఆ సంతోషాన్ని పంచుకోవాల్సిన యువకులు విగతజీవులుగా మారడంతో మిగతా2లో...

## డ్రగ్స్ కట్టడి చేయడమే తొలి ప్రాధాన్యం

- రిపీటెడ్‌గా పట్టుబడితే పిడి యాక్ట్ పెట్టే ఆలోచన
- ఈగల్ ఫోర్స్ ద్వారా మంచి ఫలితాలు
- సమీక్షలో డిజిపి సివి ఆనంద్



**హైదరాబాద్,మే 7 (పిసిడబ్ల్యూ న్యూస్):**రాష్ట్రంలో డ్రగ్స్ కట్టడి చేయడమే తమ తొలి ప్రాధాన్యమని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. రిపీటెడ్‌గా డ్రగ్స్ కేసులో పట్టుబడితే పీడీ యాక్ట్ తరహా చట్టాన్ని ఉపయోగిస్తామన్నారు. రాష్ట్ర డీజీపీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గురువారం తొలిసారిగా ఈగల్ ఫోర్స్‌పై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. పోలీస్ శాఖలోని 35 విభాగాలపై సమీక్ష నిర్వహించామని తెలిపారు. నార్కోటిక్స్‌పై అలర్ట్‌గా ఉన్నామని.. డ్రగ్స్ కట్టడి చేయడంలో మొదటి ప్రాధాన్యతతో ఉన్నామన్నారు.

మిగతా2లో...

## మహిళా సంగాలకు సీతక్క శుభవార్త

- వడ్డీలేని రుణాలు 5 నుంచి పది లక్షలకు పెంపు
- ఈ మొత్తలకు ప్రభుత్వమే వడ్డీల చెల్లింపు
- పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క వెల్లడి



**హైదరాబాద్,మే 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహిళా స్వయం సహాయక బృందాలకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క గుడ్ న్యూస్ చెప్పారు. ప్రతి ఒక గ్రూపునకు వడ్డీ లేని రుణాలు రూ. 5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు పెంచుతున్నట్లు మంత్రి సీతక్క ప్రకటించారు. గురువారం హైదరాబాద్‌లో మహిళా స్వయం సహాయక బృందాలతో మంత్రి సీతక్క సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ప్రతి మహిళా సంఘం తీసుకునే రూ. 10 లక్షలు బ్యాంకు రుణాలకు వడ్డీ ప్రభుత్వమే చెల్లిస్తోందని హామీ ఇచ్చారు. మహిళా సంఘాల మిగతా2లో...

## నిజాయితీ, సేవాభావంతో పనిచేయండి

- భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలవాలి
- ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్లకు మంత్రి పొంగులేటి పిలుపు



**హైదరాబాద్,మే 7 (పిసిడబ్ల్యూ న్యూస్):**ఎంతో మంది మధ్య పోటీపడి, నిబద్ధతతో కష్టపడి సాధించిన గ్రూప్-1 డిప్యూటీ కలెక్టర్ల ఉద్యోగాన్ని ప్రజాసేవకు అంకితం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్లకు సూచించారు. వ్యక్తిగతంగానే కాకుండా ప్రభుత్వానికి కూడా మంచి పేరు తీసుకురావాలని, ముఖ్యంగా సమాజంలోని

మిగతా2లో...

## తమిళనాడులో పొలిటికల్ థ్రిల్లర్.. ప్రభుత్వ ఏర్పాటుపై సస్పెన్స్

- లిఖితపూర్వకంగా బలం చూపించాకే ప్రమాణ స్వీకారం
- 118 మంది ఎమ్మెల్యేల సంతకాలతో తిరిగి రండి
- అప్పటి వరకు వేరే ఎవరికీ అవకాశం ఇవ్వను
- విజయ్‌ను మళ్లీ తిప్పి పంపిన తమిళనాడు గవర్నర్ ఆర్లేకర్
- విజయ్‌కు అవకాశం ఇవ్వాలన్న డీఎంకే, వీసీకే, వామపక్షాలు
- అన్నాడీఎంకేతో టీవీకే చర్చలు
- ఉపముఖ్యమంత్రి పదవి ఇచ్చేందుకు అంగీకారం



**చెన్నై, మే 7 (పిసిడబ్ల్యూ న్యూస్):**తమిళనాడు రాజకీయాలు రోజుకో మలుపు తిరుగుతున్నాయి. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అతిపెద్ద పార్టీగా సినీ నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే ఆవిర్భవించినప్పటికీ అధికారం మాత్రం ఇంకా అందని ద్రాక్షలాగే మిగిలిపోయింది. రాష్ట్ర గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ గురువారం వరుసగా రెండో రోజు కూడా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న టీవీకే అధినేత విజయ్ ప్రతిపాదనను తిరస్కరించారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు విజయ్ గురువారం లోక్‌భవన్‌లో గవర్నర్‌ను మళ్లీ కలిశారు. అయితే 118 మంది ఎమ్మెల్యేల మద్దతు పొందిన తర్వాతే తిరిగి రావాలని గవర్నర్ ఆయనను కోరారని లోక్‌భవన్ వర్గాలు తెలిపాయి. టీవీకేకు ఇంకా అవసరమైన సంఖ్యాబలం తక్కువగా ఉందని, ప్రమాణ స్వీకార ప్రక్రియ జరగడానికి ముందు 118 మంది ఎమ్మెల్యేల సంతకాలతో తిరిగి రావాలని గవర్నర్ విజయ్‌కు చెప్పినట్లు మిగతా2లో...

## పదేళ్ల బిఆర్ఎస్ కన్నా రెండేళ్ల కాంగ్రెస్ బెటర్

- 25 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల చొప్పన రుణమాఫీ
- బిఆర్ఎస్ నేతల విమర్శలు చూసి రైతులు నవ్వుకుంటున్నారు
- రైతులు ఆర్థానికి వ్యవసాయం దిశగా అడుగులు వేయాలి
- వరంగల్ రైతుమేళాలలో పాల్గొన్న మంత్రి తుమ్మల




**హనుమకొండ,మే 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ పదేళ్లలో చేయలేని పనులను సీఎం రేవంత్‌రెడ్డి రెండేళ్లలోనే చేశారని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మొదటి ఏడాదిలోనే రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల మంది రైతులకు

మిగతా2లో...



2లో

## మహానాడు కన్వీనర్‌గా లోకేశ్

# డ్రగ్స్ కట్టడి చేయడమే తొలి ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంతోపాటు దేశవ్యాప్తంగా జరిగిన ఆపరేషన్‌పై ఈ సమీక్షలో చర్చించామని వివరించారు. ఈగల్ ఫోర్స్ ద్వారా మంచి ఫలితాలు వచ్చాయని చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో ఆపరేషన్‌లు నిర్వహించడం ద్వారా నిందితులను అరెస్ట్ చేసి.. వారి వద్ద నుంచి భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకుని సీజ్ చేశామన్నారు. డ్రగ్స్ విషయంలో సరఫరాతోపాటు డిమాండ్.. ఈ రెండింటిపై దృష్టి సారించామని పేర్కొన్నారు. ఈగల్‌లో సిబ్బంది కొరత ఉందన్నారు. సివిల్ ఫోర్స్ అవసరం కూడా ఉందని చెప్పారు. డ్రగ్స్ సప్లయర్స్ ఆస్తులను సీజ్ చేయడం వంటి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ ప్రకటించారు. జిల్లాలో కమిషనర్లు, ఎస్పీలు కూడా డ్రగ్స్ కట్టడిలో కీలక పాత్ర పోషించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. జిల్లా స్థాయిలో నిఘా లోపించిందని ఈ సమీక్షా ద్వారా బహిర్గతమైందని చెప్పారు. నార్కోటిక్ ఐదు పోలీస్ స్టేషన్‌లు మంచిగా పని చేసి, ఫలితాలు వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ఇక నుంచి యూనివర్సిటీలతోపాటు విద్యాసంస్థల్లో డ్రగ్స్ దొరికితే ఆ బాధ్యత యజమాన్యాలదేనని డీజీపీ సీవీ ఆనంద్ కుండబద్దలు కొట్టారు. రాష్ట్రవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ నిధులతో డీ అడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. జిల్లాల్లో అధికారులు డ్రగ్స్ కేసుల దర్యాప్తు చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమైందన్నారు.

జిల్లాల్లో డ్రగ్స్ కేసుల విచారణపై అధికారులకు ఈగల్ ఫోర్స్ ద్వారా శిక్షణ ఇస్తామని డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు.

# మహిళా సంగాలకు సీతక్క శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

రుణాలకు ఈ ఏడాది వడ్డీల కోసం రూ.2,500 కోట్లు ఖర్చు చేస్తామని వివరించారు. అప్పటి వరకు అర్హత గల మహిళా సంఘాలకు రూ. 5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు కల్పించామన్నారు. ఇప్పుడు ఆ మొత్తాన్ని రూ.10 లక్షలకు పెంచుతున్నామని వివరించారు. మహిళలపై భారాన్ని దించేందుకు వడ్డీ లేకుండా రెట్టింపు లోన్లు ఇస్తున్నామన్నారు. బ్యాంకులకు రీ పేమెంట్ బాగా చేస్తున్నారంటూ మహిళా సంఘాలపై ఈ సందర్భంగా మంత్రి సీతక్క ప్రశంసలు కురిపించారు. మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి అన్న నినాదంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం యజ్ఞంలా తామంతా పని చేస్తున్నామని వివరించారు. మహిళలు పేదరికం నుంచి బయటపడినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అందుకే వడ్డీ లేని రుణాలు ఇప్పించి ఆర్థికంగా మహిళలను ఎదిగేలా చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే సంకల్పంతో తాము పనిచేస్తున్నామని తెలిపారు. అన్ని రంగాల్లో మహిళలకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. 40 శాతం పంట కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాలకు అప్పగించామని గుర్తు చేశారు. ఏడాది రూ. 26 వేల కోట్లకు పైగా మహిళలకు బ్యాంకు రుణాలుగా అందిస్తున్నట్లు మంత్రి సీతక్క వివరించారు. మహిళల ఆర్థిక సాధికారతలో ఇది ఒక మైలురాయి అని అభివర్ణించారు. ఇది లక్షలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. గతంలో మహిళలకు పట్టుమని రూ. పది వేల లోన్ ద్వారా లభించేవి కాదన్నారు. ఇప్పుడు అదే మహిళలకి బ్యాంకులు లక్షలాది రూపాయలు లోన్ రూపంలో అందిస్తున్నాయని వివరించారు.

# తమిళనాడులో పొలిటికల్ థ్రిల్లర్.. ప్రభుత్వ ఏర్పాటుపై సస్పెన్స్

(మొదటి పేజీ తరువాయి)

ఆ వర్గాలు తెలిపాయి.దయచేసి 118 సంతకాలతో రండి. టీవీకేకు మెజారిటీ ఉందని నిరూపించండి. అప్పుడు ప్రమాణ స్వీకారం జరుగుతుంది అని గవర్నర్ విజయ్‌తో చెప్పినట్లు తెలిసింది. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్థిరంగా ఉండి, కూలిపోకుండా ఉండేందుకే గవర్నర్ లిఖితపూర్వక మద్దతుపై పట్టుబట్టారని ఆ వర్గాలు వెల్లడించాయి. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ఏ ఇతర పార్టీని ఆహ్వానించబోమని గవర్నర్ విజయ్‌కు హామీ ఇచ్చారని కూడా తెలిపాయి. తమ సంఖ్యా బలానికి మద్దతుగా సంతకాలతో తిరిగి రావాలని టీవీకేను గవర్నర్ కోరారు. ఆ తర్వాత విజయ్ ప్రమాణ స్వీకారం చేస్తారు. ఏఐఏడీఎంకే నాయకుడు ఎడప్పాడి కే పళనిస్వామి గవర్నర్‌తో ఎలాంటి అపాయింట్‌మెంట్ కోరలేదని సంబంధిత వర్గాలు చెప్పాయి.ప్రస్తుత అసెంబ్లీ పదవీకాలం మే 9న ముగియనున్నందున కొత్త ప్రభుత్వంపై నిర్ణయం తీసుకునేందుకు గవర్నర్ అర్లేకర్‌కు మరి కొన్ని రోజుల వ్యవధి ఉంది. ముందు రోజు కూడా విజయ్ 112 మంది ఎమ్మెల్యేల మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు గవర్నర్‌ను కలిశారు. ఐదుగురు ఎమ్మెల్యేలు ఉన్న కాంగ్రెస్ నుంచి విజయ్ మద్దతు పొందినప్పటికీ విజయ్ తనకు పార్టీ అండ ఉందని గవర్నర్‌కు మౌఖికంగా తెలియచేసి సంఖ్యాబలాన్ని మరింత పెంచుకోవడానికి మరికొంత సమయం కోరినట్లు ఆ వర్గాలు తెలిపాయి. అయితే ఈ సంఖ్య సరిపోదని విజయ్‌కు తెలియచేసిన గవర్నర్ 118 మంది ఎమ్మెల్యేల మద్దతుతో తిరిగి రావాలని కోరినట్లు తెలిసింది. దీంతో మళ్లీ కొత్త యత్నాలకు ఇది నాంది పలుకుతున్నది.

**విజయ్‌కు అవకాశం ఇవ్వండి** విడుతలై చిరుతైరళ్ కచ్చి(వీసీకే) అధినేత తొల్ తిరుమవళవన్ గురువారం గవర్నర్ అర్లేకర్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు విజయ్‌ను ఆహ్వానించి సభలో తన మెజారిటీని నిరూపించుకోవడానికి అవకాశం కల్పించాలని కోరారు. తమిళనాడు రాజకీయాల్లోకి బీజేపీ చొరబడి గందరగోళాన్ని సృష్టిస్తున్నదని స్థానిక మీడియాతో మాట్లాడుతూ తిరుమవళవన్ ఆరోపించారు. ఏకైక అతిపెద్ద పార్టీ నాయకుడిగా ఉన్న విజయ్‌ను పదవీ బాధ్యతలు చేపట్టేందుకు, ఆ తర్వాత అసెంబ్లీలో మెజారిటీని నిరూపించుకునేందుకు అనుమతించాలని ఆయన కోరారు. ఇప్పుడు బీజేపీ లేదా అమిత్ షా, మోదీ తమిళనాడు రాజకీయాల్లో జోక్యం చేసుకుని గందరగోళాన్ని సృష్టిస్తున్నారు. టీవీకేని ఏకైక అతిపెద్ద పార్టీగా ప్రజలు ఎంచుకున్నారు.అందువల్ల ఆయనను పదవీ బాధ్యతలు చేపట్టడానికి అనుమతించాలి. రాజ్యాంగం కూడా అదే నిర్దేశిస్తున్నది అని ఆయన చెప్పారు. ప్రభుత్వ ఏర్పాటుకు విజయ్‌ను గవర్నర్ ఆహ్వానించకపోవడాన్ని తీవ్రంగా విమర్శించిన ఎంఎన్ఎం నేత కమల్ హాసన్ ఇది తమిళనాడు ప్రజలు ఇచ్చిన తీర్పును అగౌరవపర్చడం, అవమానపర్చడమేనని అన్నారు. డీఎంకే నేత ఏ శరవణన్ కూడా విజయ్‌కు మద్దతుగా నిలిచారు. ఎన్నికల ముందు ఎలాంటి పొత్తులు పెట్టుకోకుండా అతి పెద్ద పార్టీగా నిలిచిన టీవీకేను ఆహ్వానించడం సముచితమని అన్నారు.

# పదేళ్ల బిఆర్ఎస్ కన్నా రెండేళ్ల కాంగ్రెస్ బెటర్

(మొదటి పేజీ తరువాయి)

రూ.2 లక్షల చొప్పున రుణమాఫీ చేశారని చెప్పారు. రైతులందరూ ఆర్గానిక్ వ్యవసాయంపై దృష్టి పెట్టాలని మంత్రి తుమ్మల వ్యాఖ్యానించారు. రసాయనాల వాడకాన్ని తగ్గించకపోతే వ్యవసాయమే ప్రశ్నార్థకంగా మారుతుందని పేర్కొన్నారు. గురువారం హనుమకొండలో జరిగిన రైతుమేళాలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి రైతు మేళాలో తుమ్మల పాల్గొన్నారు. బీఆర్ఎస్ నేతలు వరంగల్ సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డిపై చౌవకబారు వ్యాఖ్యలు చేశారని ధ్వజమెత్తారు. రుణమాఫీపై కేటీఆర్ అండ్ కో అసత్యాలు మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. రుణమాఫీపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కి లేదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో రైతుబంధు ఎగ్గొడితే సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చారని ప్రస్తావించారు. యుద్ధం వల్ల యూరియా ఆగిపోయినా మన రైతులకు యూరియా అందించామని మంత్రి తుమ్మల తెలిపారు. యూరియాపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదన్నారు. ఎన్ని కష్టాలు ఉన్నా రూ.లక్షకోట్లను రైతుల కోసం ఖర్చుపెట్టామని తెలిపారు. కేసీఆర్ హయాంలోని అవినీతి, అహంకారాన్ని రైతులు ఎప్పటికీ మరచిపోరని చెప్పుకొచ్చారు. కాకతీయుల గడ్డపై కేటీఆర్, తదితరులు చేసిన ప్రసంగాన్ని ప్రజలంతా అసహ్యించుకుంటున్నారని విమర్శించారు. మొక్కజొన్నలు కొనే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. ధాన్యం, మొక్కజొన్నలు వీలైనంత త్వరగా కొనుగోలు చేయాలని వేదికపైనే కలెక్టర్లను ఆదేశిస్తున్నానని అన్నారు. దేశంలో రైతులకు యూరియా అందించిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని మంత్రి తుమ్మల తెలిపారు. రైతులకు సంబంధించిన అంశంలో వెనకడుగు వేయబోమని అన్నారు. బీఆర్ఎస్ నేతలు కొంతమంది తనను అవమాన పరచాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. ఆయిల్ పామ్ సాగుపై రైతులు దృష్టి పెట్టాలని సూచించారు. అన్నదాతలు పంట మార్పిడి చేయాలని, ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దిశానిర్దేశర చేశారు. రైతుల ఖాతాల్లో కాంగ్రెస్ సర్కార్ రూ.21 వేల కోట్లను జమ చేసింది. రూ.లక్ష రుణమా ఫీని కేసీఆర్ పదేళ్లలో ఏనాడూ పూర్తి చేయలేదు. రుణ మాఫీకి బీఆర్ఎస్ ఐదేళ్ల సమయం తీసుకోవడంతో.. వాళ్లిచ్చింది వడ్డీలకు కూడా సరిపోలేదు. ఒక్క రైతుబంధు ఇచ్చి.. మిగతా పథకాలన్నింటినీ నిలిపివేశారు. బీఆర్ఎస్ అహంకార వైఖరిని ప్రజలు ఇంకా మర్చిపోలేదు. మళ్లీ ఆ పార్టీకి అధికారం ఇచ్చేందుకు రైతులు సిద్ధంగా లేరు. ఇవాళ రైతులకు అప్పులు తక్కువున్న రాష్ట్రాల్లో తెలంగాణ ముందుందని తుమ్మల తెలిపారు.

# గంగుల కార్యాలయం, కౌశిక్ రెడ్డి కారుపై దాడి

## బిజెపి కార్యకర్తల గుండాల్లో దాడులు చేయడమేంటి..?

## మండిపడ్డ కెటిఆర్ ,హరీష్ రావులు

**హైదరాబాద్,మే 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్‌లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయంపై, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కారుపై బీజేపీ శ్రేణులు దాడి చేయడంపై మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. దాడులను తీవ్రంగా ఖండించారు. పట్టపగలు గూండాల్లా వచ్చి వాహనాలు, ఆఫీసుపై దాడి చేయడం దుర్మార్గమైన చర్య అంటూ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నేతలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే ఈ పిరికిపంద చర్యలకు ఉసిగొల్పుతున్నారంటూ బండి సంజయ్‌పై మాజీ మంత్రి ఫైర్ అయ్యారు. 'ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డితో పాటు కరీంనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ అనుచరుల హేయమైన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా. దాడి జరిగిన వెంటనే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డితో మాట్లాడాం. పట్టపగలు గుండాల మాదిరిగా క్యాంపు కార్యాలయంలోకి ప్రవేశించి




వాహనాలను, ఆఫీసును ధ్వంసం చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య. కళ్లముందే ఇంత అరాచకం సృష్టిస్తున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తూ చోద్యం చూడటం సిగ్గుచేటు. సీఎం రేవంత్‌కు బీ-టీంగా మారిన బండి సంజయ్.. బీఆర్ఎస్ నేతలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే ఈ పిరికిపంద చర్యలకు ఉసిగొలుపుతున్నారు. ప్రతిసారి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఫల్యాన్ని కప్పిపుచ్చేందుకు కుప్పిగంతులు వేయడం తప్ప కరీంనగర్ ప్రజలకు బండి సంజయ్ చేసిందేమీ లేదు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఉండి తన అనుచరులతోనే శాంతి భద్రతలను దెబ్బతీసేలా వ్యవహరించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే. జై తెలంగాణ' అంటూ కేటీఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. బండి సంజయ్ అను చరుల దాడిని మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. కరీంనగర్ పట్టణంలో బీజేపీ గుండాలు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ ఆఫీస్‌పై కర్రలు, రాడ్లతో దాడి చేసి కిటికీల అద్దాలు పగులగొట్టారని తెలిసిందే. హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రెస్ మీట్ ముగిసిన 10 నిమిషాలకే బీజేపీ నాయకులు, కార్యకర్తలు దాడికి పాల్పడి కౌశిక్ రెడ్డి వాహనం ధ్వంసం చేశారు. కౌశిక్ రెడ్డిపై సైతం దాడికి యత్నించారు.కేటీఆర్ ఎమ్మెల్యే పార్టీ కౌశిక్ రెడ్డితో ఫోన్లో మాట్లాడి నాయకులు, కార్య కర్తల యోగక్షేమాల అడిగి తెలుసుకున్నారు. ఏకంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే, ఆయన అనుచరులు దాడి చేయడం అత్యంత దురదృష్టకరమని కేటీఆర్ అన్నారు. దాడులకు పాల్పడిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని హరీష్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నిజాయితీ, సేవాభావంతో పనిచేయండి

(మొదటి పేజీ తరువాయి)

'ఫూరెస్ట్ ఆఫ్ ది పూర్' కు మేలు జరిగేలా నిర్ణయాలు తీసుకుంటూ ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలవాలని ఉద్బోధించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన 44 మంది గ్రూప్-1 ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్లు గురువారం మంత్రిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ, ప్రజల సమస్యలకు వెంటనే స్పందించాల్సిన కీలక బాధ్యత రెవెన్యూ శాఖ అధికారులపై ఉంటుందని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లను ఛాలెంజ్‌గా స్వీకరించి ముందుకు సాగితే కలిగే సంతృప్తి అమూల్యమని అన్నారు.దర్పవంతమైన సేవలతో భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలవాలని యువ అధికారులకు మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహానాడు కన్వీనర్‌గా లోకేశ్

**అమరావతి,మే 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఇఫ్కో కిసాన్ సెజ్ వేదికగా టీడీపీ మహానాడు- 2026 ను నిర్వహించనున్నారు. ఈ మహానాడు నిర్వహణకు వివిధ కమిటీలను పార్టీ హైకమాండ్ నియమించింది. మొత్తం 21 కమిటీలను నియమించింది. సమన్వయ కమిటీ కన్వీనర్‌గా పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేశ్ నియమించింది. ఈ మహానాడు మే 27న ప్రారంభమై.. 29వ తేదీతో ముగియనుంది.ఈ మహానాడు నిర్వహణ కోసం మే 6వ తేదీన ఇఫ్కో కిసాన్ సెజ్‌లో భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులు, మంత్రులు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలతోపాటు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మొదటి రెండు రోజులు 20 వేల మంది డెలిగేట్స్ ఈ మహానాడుకు వస్తారని.. మూడో రోజు బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ ముగింపు సభకు దాదాపు ఏడు లక్షలకు పైగా కార్యకర్తలు తరలి వస్తారని అంచనా వేస్తున్నారు.

# రాజ్యాంగేతర శక్తిగా తమిళ గవర్నర్ వ్యవహారం

(మొదటి పేజీ తరువాయి)

వివరించారు. గవర్నర్‌కు రాజ్యాంగం చదవడం తెలియదా? లేక రాజ్యాంగానికి వ్యతిరేకంగా ప్రవర్తించాలనే ఉద్దేశపూర్వకంగా ఆయన ఇలా చేస్తున్నారా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. తమిళనాడులో గవర్నర్ ద్వారా పాలించాలని బీజేపీ చూస్తోందని టీపీసీసీ చీఫ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 59 సంవత్సరాల ద్రావిడ పార్టీల పాలనకు ప్రజలు చెక్ పెట్టిన.. దానిని అడ్డుకోవడానికి గవర్నర్‌ను ఆయుధంగా వాడుకుంటోందంటూ బీజేపీపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ మద్దతు ప్రకటించిన తర్వాత కూడా టీవీకే పార్టీకి అవకాశం ఇవ్వకపోవడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఆయన వ్యాఖ్యానించారు. కేరళ పర్యటన పేరుతో మరింత జాప్యం చేయడం యాదృచ్ఛికం కాదు.. కుట్ర రాజకీయాల్లో భాగమే అంటూ గవర్నర్ తీరును ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ ఎండగట్టారు. విజయ్ రెండుసార్లు రాజ్‌భవన్‌కు వెళ్ళినా వట్టి చేతులతో తిరిగి రావడం చూస్తే గవర్నర్.. రాజ్యాంగ పదవిలో ఉన్న బీజేపీ గేట్‌కీపర్ అని స్పష్టమవుతోందని వ్యంగ్యంగా అన్నారు. రాజ్యాంగం ప్రకారం గవర్నర్ హోదా నామ మాత్రమే.. విచక్షణాధికారాన్ని బీజేపీ కోసం దుర్వినియోగం చేయడం రాజ్యాంగ ద్రోహం చేయడమేనని గవర్నర్ తీరును ఆయన ఎండగట్టారు.కోట్ల మంది ఓట్లు వేసి విజయ్ పార్టీని గెలిపిస్తే.. వారి కలలను గవర్నర్ రాజ్‌భవన్‌లో బంధించడం ప్రజాస్వామ్యానికి మచ్చ అని మహేశ్ కుమార్ గౌడ్ అభివర్ణించారు. గవర్నర్ పదవి రాజ్యాంగ పదవి.. దాన్ని బీజేపీ రాజకీయ పావుగా వాడుకుంటే దేశంలో ఫెడరల్ వ్యవస్థకే ప్రమాదమని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు.

# పదేళ్లలో గ్లోబల్ సిటీగా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

గురువారం ముంబైలో నిర్వహించిన 'నాస్కామ్ జీసీసీ సమ్మిట్ 2026'లో 'బియాండ్ పాలసీ: డిజైన్డ్ టు విన్ ది గ్లోబల్ జీసీసీ రేస్' అనే అంశంపై ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలనే సంకల్పంతో 'తెలంగాణ రైజింగ్ విజన్ 2047'కు శ్రీకారం చుట్టామని వివరించారు. ప్రపంచంలోని అనేక నగరాలు అస్తవ్యస్త పట్టణీకరణ వల్ల 'అర్బన్ కొలాప్స్' కోరల్లో చిక్కుకున్నాయని, అలాంటి చారిత్రక తప్పిదాన్ని హైదరాబాద్ విషయంలో తాము చేయాలనుకోవడం లేదన్నారు. అందుకే... భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా, దాన్ని నిర్మించే బాధ్యతను తీసుకున్నామన్నారు. ఆ దిశగానే భారత్ ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, మెట్రో విస్తరణ, కొత్త విమానాశ్రయాల అభివృద్ధి, ఆర్ఆర్ఆర్, మూసీ ప్రక్షాళన, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ఐకం ఇన్నోవేషన్ హబ్ తదితర కీలక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టామన్నారు. కేవలం టెక్ కంపెనీలే కాకుండా... బ్యాంకింగ్, లైఫ్ సైన్సెస్, సెమీ కండక్టర్లు, రక్షణ రంగం, ఎఫ్ఎంసీజీ, స్పేస్ టెక్, ఆతిథ్యం తదితర బహుళ రంగాలకు చెందిన దిగ్గజ సంస్థలు జీసీసీల ఏర్పాటుకు హైదరాబాద్ ను తమ మొదటి ప్రాధాన్యంగా ఎంచుకుంటున్నాయన్నారు. గతేడాది 70కి పైగా జీసీసీలు ప్రారంభమయ్యాయని, దేశంలో ఇదే అత్యధికమని వివరించారు. ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు. నాస్కాం ఛైర్మన్ శ్రీకాంత్, ప్రెసిడెంట్ రాజేష్ నంబియార్ తదితరులు పాల్గొన్నారు.


# ముగ్గురి ప్రాణాలు తీసిన ఈత సరదా

(మొదటి పేజీ తరువాయి)

వారి కుటుంబాల్లో తీరని శోకం మిగిలింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. మెదక్ జిల్లా నర్సాపూర్‌కు చెందిన ప్రశాంత్ (27), వికాస్ (27), ఆనంద్ రెడ్డి (27) అనే ముగ్గురు స్నేహితులు బుధవారం నాడు మెదక్ జిల్లా తూప్రాన్‌లో జరిగిన ఒక పెళ్లి వేడుకకు హాజరయ్యారు. వివాహ వేడుక అనంతరం, గురువారం ఉదయం తిరుగు ప్రయాణంలో సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం నాచారం సమీపంలోని హల్దీ వాగు వద్దకు చేరుకున్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో.. సరదాగా వాగులో ఈత కొట్టాలని నిర్ణయించు కున్నారు. వాగులోకి దిగిన ఈ ముగ్గురు స్నేహితులకు నీటి లోతుపై అవగాహన లేకపోవడంతో ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయారు. గల్లంతైన యువకుల కోసం స్థానికులు, పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. గురువారం ఉదయం పోలీసులు మరియు గజ ఈతగాళ్ల సహాయంతో గాలించగా.. ముగ్గురి మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతులంతా ఒకే వయసు వారు (27 ఏళ్లు) కావడంతో ఆ ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఒకే ఊరికి చెందిన ముగ్గురు యువకులు, అందులోనూ ప్రాణ స్నేహితులు ఇలా ఒకేసారి మృతి చెందడంతో నర్సాపూర్‌లో విషాదం నెలకొంది. పెళ్లికి వెళ్లి వస్తామని చెప్పిన కొడుకులు శవాలై రావడంతో తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. జలాశయాలు, వాగుల వద్దకు వెళ్లేటప్పుడు యువత అప్రమత్తంగా ఉండాలని, నీటి లోతు తెలియకుండా లోపలికి వెళ్లడం ప్రాణాంతకమని ఈ ఘటన మరోసారి హెచ్చరిస్తోంది.

# రాజన్న సిరిసిల్ల జిల్లా అగ్రహారం జోడాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేసిన కరీంనగర్ జిల్లా వికలాంగుల అధ్యక్షులు ఓదెల నరేష్

**గంగాధర మే 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని ఘర్షకుర్తి గ్రామంలో తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా మేర కుల కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ సంఘ వెంకట్ రాజం- వైస్ చైర్మన్ మాడిశెట్టి లక్ష్మీనారాయణ ఎన్నికైనందున వారిద్దరి పేర్ల మీద ప్రత్యేక పూజలు చేసిన వికలాంగుడు ఓదెల నరేష్ మాది కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన నిరుపేద మధ్య తరగతి కుటుంబానికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ డిగ్రీ&ఐటిఐ చదువుకున్నాడు గురువారం రోజున వారి మీద ప్రేమాభిమానంతో అగ్రహారం జోడాశీజనేయస్వామి దేవస్థానంలో చైర్మన్ వైస్ చైర్మన్ గారి పేర్ల మీద ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఇంకా రానున్న రోజుల్లో మంచి పదవులు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అలాగే తెలంగాణ రాష్ట్రంలోనే వికలాంగుల దాంట్లో ఎంతో కష్టపడి అరెస్టయి జైలు పాలై అయినా ప్రభుత్వం ఏనాడు గుర్తించలేదు ఇప్పుడు ఉన్న ప్రభుత్వం తరుపున మా కులానికి చైర్మన్ వైస్ చైర్మన్ ఉన్నందున వికలాంగుడు ఓదెల నరేష్ ని గుర్తించాలని మన మేరు సంఘంలో పెద్దలందరికీ వికలాంగుడు ఓదెల నరేష్ పడే బాధలు అందరికీ తెలిసిన విషయమే కానీ చైర్మన్, వైస్ చైర్మన్ తక్షణమే స్పందించి ముఖ్యమంత్రి దిష్టికి మంత్రుల దిష్టికి తీసుకెళ్లి నా సమస్యలు మీరు పట్టించుకోవాలని మీ ద్వారా నాకు ఒక మంచి ఉద్యోగం రావాలని తెలంగాణ రాష్ట్ర మేరు సంఘం పక్షాన మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.



# చలో పరేడ్ గ్రౌండ్స్ మోదీ సభను విజయవంతం చేద్దాం

**• బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ పిలుపు**



**పరకాల, మే 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈనెల 10వ తేదీ ఆదివారం రోజున సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న దేశ ప్రధాని, విశ్వగురువు నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షుడు గాజుల నిరంజన్ పిలుపునిచ్చారు.పరకాల పట్టణంలోని విలీన గ్రామాలైన రాజుపేట, సీతారాంపురంలో గుడిగంటి రఘుపతి ఆధ్వర్యంలో నిర్వహించిన బీజేపీ శక్తి కేంద్ర సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా నిరంజన్ మాట్లాడుతూ.. సభకు పరకాల మండలంలోని ప్రతి బూత్ నుంచి భారీ సంఖ్యలో యువకులు, మహిళలు, ప్రజలు తరలివచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు.భారీ బహిరంగ సభకు హాజరయ్యే కార్యకర్తలు, ప్రజల కోసం ప్రత్యేక బస్సులు, ప్రైవేటు వాహనాల ఏర్పాటుపై చర్చించినట్లు చెప్పారు. ప్రతి వార్డుకు ప్రత్యేక ఇన్‌చార్జ్‌లను నియమించి సభ విజయవంతానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ సభలో పాల్గొని విజయవంతం చేయడానికి యువత, మహిళలు, ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పరకాల పట్టణ కౌన్సిలర్లు బెజ్జంకి పూర్ణచారి, ఆకుల లావణ్య శ్రీధర్, పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘ పురుషోత్తం, నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ మెంతుల సురేష్, ఉడుత చిరంజీవి, తడక విక్రం తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక వ్యవసాయ పనిముట్లపై రైతులకు అవగాహన

**రైతులు సాంకేతికత,ఆధునిక యంత్రాలను ఉపయోగించాలి**

**రైతాంగం సౌరశక్తి ఉత్పాదనలో భాగస్వాములు కావాలి**

**కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే సబ్సిడీలను ఉపయోగించుకుని సౌర విద్యుత్ కేంద్రాలను బీడు భూములలో ఏర్పాటు చేసుకోవాలి**

**ఆత్మ కమిటీ చైర్మన్నల్లు సుధాకర్ రెడ్డి**




కురవి మే07(పి.సి.డబ్ల్యూ న్యూస్):రైతులు సాంకేతికత, ఆధునిక యంత్రాలను ఉపయోగించడం వల్ల వ్యవసాయంలో అధిక లాభాలను పొందవచ్చునని ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు . కొరివి మండల కేంద్రశీ రైతు వేదికలలో రైతు వారోత్సవాలలో బాగంగా జరిగిన సమావేశశీలా ముఖ్య అతిథిగా పాల్గొన్న నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వశీ యాంత్రికరణ పథకాన్ని అటకెక్కించగా, నేటి తెలంగాణ ప్రజా ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలని సాగు పనిముట్లను,ఆధునిక యంత్రాలను 50 శాతం సబ్సిడీతో రైతాంగానికి పంపిణీ చేస్తుందని సాంకేతికతను వ్యవసాయంతో అనుసంధానం చేయడా నికి పెద్ద ఎత్తున కార్యక్రమాలను నిర్వహిస్తుం దని అన్నారు. రైతులు సోలార్ పంపుసెట్లను ఉపయోగిం చడానికి సౌర విద్యుత్తును ఉత్పత్తి చేసే విధంగా ప్రోత్సహిస్తూ, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే సబ్సిడీల ను ఉపయోగి ంచుకుని సౌర విద్యుత్ కేంద్రాలను బీడు భూములలో ఏర్పాటు చేసుకోవాలని అదేవిధంగా గృహ వినియోగానికి కూడా సౌర ప్లేట్లతో విద్యుత్ ఉత్పత్తి నిర్వహించుకోని అదనపు ఆదాయాన్ని రైతుల పొంద వచ్చు అని అన్నారు. సబ్సిడీతో పొందిన ఆధునిక వ్యవ సాయ పనిముట్లను రైతులకు అవగాహన కల్పించారు ఎంపీడీవో వీరబాబు, ఏవో నరసింహారా వు, విద్యుత్ ఏఈ శారద, ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

# సుడా చైర్మన్ పువ్వాళ దుర్గాప్రసాద్‌కు కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు

**• ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మర్యాదపూర్వక భేటీ**




**కల్లూరు, మే 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర సుడా చైర్మన్ గా నియమితులైన పువ్వాళ దుర్గాప్రసాద్ ను ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి శీలం బ్రహ్మారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ చిరావుద్దీన్, మతి శ్రీనివాసరావు, తలారి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పువ్వాళ దుర్గాప్రసాద్‌కు సుడా చైర్మన్ బాధ్యతలు రావడం ఖమ్మం జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు. ఆయన అనుభవం, ప్రజల పట్ల ఉన్న సేవాభావంతో సుడా అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పట్టణాభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనలో ఆయన సమర్థవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.అనంతరం పువ్వాళ దుర్గాప్రసాద్‌ను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఆయనకు విజయవంతమైన పదవీకాలం ఉండాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు.

# పేదరికాన్ని జయించి 'డాక్టర్' అయిన చైతన్య సాయి

**• డీసీఎం డ్రైవర్ కొడుకు అద్భుత విజయం • ప్రభుత్వ పాఠశాల నుంచి మెడికల్ కాలేజ్ వరకూ... • తల్లిదండ్రుల త్యాగానికి గర్వకారణమైన కుమారుడు**








**ఖమ్మం ప్రతినిధి, మే 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కష్టపడి చదివే గుణం, కన్నవారి కష్టాన్ని తీర్చాలనే తపన ఉంటే ఎంతటి లక్ష్యాన్నైనా ముద్దాడవచ్చని ఖమ్మం బిడ్డ నామవరపు చైతన్య సాయి నిరూపించారు. ఖమ్మం నగరంలోని జహీర్‌పుర, గుట్టల బజార్ ప్రాంతానికి చెందిన నామవరపు చైతన్య సాయి తన కృషి, పట్టుదల, చదువుపట్ల ఉన్న మక్కువతో డాక్టర్‌గా ఎదిగి అందరికీ ఆదర్శంగా నిలిచాడు. కాళోజీ నారాయణరావు ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం పరిధిలోని మహబూబ్‌నగర్ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో అతి సాధారణ కుటుంబం నుంచి వచ్చిన ఈ యువకుడు బుధవారం సాయంత్రం డాక్టరేట్ పట్టా అందుకొని తన తల్లిదండ్రుల కలలను నిజం చేశాడు. తల్లి నామవరపు రేణుక గృహిణిగా, తండ్రి నామవరపు కోటయ్య డీసీఎం డ్రైవర్‌గా ఎన్నో కష్టాలు పడుతూ కుమారుడిని చిన్ననాటి నుంచే ప్రభుత్వ పాఠశాలలో చదివించారు. ఆర్థిక ఇబ్బందులు అడుగడుగునా ఎదురైనా, "చదువే భవిష్యత్తు" అనే నమ్మకంతో కుమారుడి విద్య కోసం తల్లిదండ్రులు చేసిన త్యాగం చివరకు ఫలించింది. చిన్నప్పటి నుంచే చదువులో మెరిట్ విద్యార్థిగా గుర్తింపు తెచ్చుకున్న చైతన్య సాయి, క్రమశిక్షణతో చదువుకుంటూ ప్రతి తరగతిలోనూ ప్రత్యేక ప్రతిభ కనబరిచేవాడు. పెద్దల పట్ల గౌరవం, లక్ష్యంపై అచంచల నమ్మకం, కష్టపడే స్వభావం అతడిని ఈ స్థాయికి తీసుకువచ్చాయి. దళిత కుటుంబానికి చెందిన చైతన్య సాయి ఎంతో పోరాటం చేసి మెడికల్ సీట్ సాధించాడు. అనంతరం కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ పరిధిలోని మహబూబ్‌నగర్ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో మెడిసిన్ విద్యను పూర్తిచేసి డాక్టర్‌గా పట్టా పొందాడు. డాక్టరేట్ పట్టా అందుకున్న క్షణంలో తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఎన్నో కష్టాలను భరించి చదివించిన తమ కుమారుడు డాక్టర్‌గా ఎదగడం చూసి కుటుంబ సభ్యులు భావోద్వేగానికి గురయ్యారు. గుట్టల బజార్ ప్రాంతంలోనూ ఆనందోత్సవాలు వెల్లివిరిశాయి. స్థానికులు, బంధువులు, స్నేహితులు చైతన్య సాయికి శుభాకాంక్షలు తెలుపుతూ అతని విజయాన్ని గర్వంగా కొనియాడారు."పేదరికం చదువుకు అడ్డంకి కాదుడ పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదు" అని చైతన్య సాయి విజయం మరోసారి నిరూపించింది. కష్టపడి చదివితే సమాజంలో గౌరవం, గుర్తింపు ఎలా వస్తాయో ఈ యువ డాక్టర్ జీవితం నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తోంది. ఈ కార్యక్రమంలో నామవరపు సైదమ్మ, కొత్తపల్లి వీరమణి, కుక్కల వసంత, కొత్తపల్లి ప్రసాద్, కొత్తపల్లి మేఘన, కొత్తపల్లి సంధ్య, హనీ తదితరులు పాల్గొని చైతన్య సాయిని అభినందించారు.


# రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



**గంగాధర మే 7 (పిసిడబ్ల్యూ న్యూస్):**కరీంనగర్ జిల్లా కరీంనగర్ లో ఈరోజు బి రెడ్డి కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ తక్షణమే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నట్టు జీవోలు ఇచ్చి చేతులు దులుపుకోవడం కాదని వెంటనే నిధులు కేటాయించి పాలకవర్గం ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా రెడ్డి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బిరెడ్డి కరుణాకర్ రెడ్డి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు రెడ్డి కార్పొరేషన్ కు నిధులు కేటాయించి పాలకవర్గం ఏర్పాటు చేయని పక్షంలో రాష్ట్రంలోని అన్ని రెడ్డి సంఘాలతో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు పతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రామన్నగూడెం రహదారిపై 'మృత్యు' నీడ..

**• వేలాడుతున్న భారీ వృక్షాలు! • నిత్యం రద్దీగా ఉండే మార్గంలో ప్రాణసంకటం • పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు • ఏ క్షణాన కూలుతాయోనని రైతులు, ప్రయాణికుల ఆందోళన**



**ఏటూరునాగారం, మే 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండల కేంద్రం నుండి రామన్నగూడెం వెళ్లే ప్రధాన రహదారిపై ప్రయాణం ఇప్పుడు ప్రాణసంకటంగా మారింది. ఈ మార్గంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న భారీ వృక్షాలు ఎండిపోయి, ఏ క్షణాన విరిగి పడతాయో తెలియని స్థితిలో రోడ్డుపైకి వేలాడుతున్నాయి. నిత్యం వందలాది మంది రైతులు, వాహనదారులు ప్రయాణించే ఈ ప్రాంతంలో అధికారుల నిర్లక్ష్యం పట్ల స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.**రైతులకు తప్పని భయం** ప్రస్తుతం వ్యవసాయ పనుల సీజన్ కావడంతో రామన్నగూడెం పరిసర ప్రాంతాల రైతులు నిత్యం తమ పొలాలకు వెళ్లేందుకు ఇదే మార్గాన్ని వినియోగిస్తారు. ట్రాక్టర్లు, ఎడ్ల బండ్లు మరియు ఇతర వ్యవసాయ పనిముట్లతో వెళ్లే సమయంలో, ఈ భారీ కొమ్మలు తగిలి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. గాలివాన వచ్చినా లేదా చిన్నపాటి ఈదురు గాలులు వీచినా ఈ చెట్లు కూలి రోడ్డుపై పడే ప్రమాదం పొంచి ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. **పట్టించుకోని యంత్రాంగం** రోడ్డుపైకి ప్రమాదకరంగా వంగి ఉన్న ఈ చెట్ల గురించి ప్రయాణికులు అధికారులకు సమాచారం అందించినా, నేటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపణలు వస్తున్నాయి. గతంలో కొన్ని చోట్ల చెట్లు విరిగి పడి తృటిలో ప్రాణాపాయం తప్పిన ఘటనలు ఉన్నప్పటికీ, సంబంధిత శాఖా సిబ్బంది మాత్రం మొద్దునిద్ర వీడటం లేదని స్థానికులు మండిపడుతున్నారు. **వెంటనే తొలగించాలి** రామన్నగూడెం వెళ్లే దారిలో ఉన్న ఈ ప్రమాదకర వృక్షాలను, ఎండిపోయిన భారీ కొమ్మలను వెంటనే తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఏదైనా అవాంఛనీయ ఘటన జరిగి ప్రాణనష్టం సంభవించక ముందే అధికారులు స్పందించి, ప్రయాణికుల భద్రతకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

# మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డ మల్లంపల్లి మండల అధ్యక్షులు బైకాని మహేందర్ యాదవ్



**మల్లంపల్లి మండల ప్రతినిధి మే 07 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గారు శ్రీరాముని పట్ల, చేసిన అనుచిత వ్యాఖ్యలను భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మల్లంపల్లి మండల అధ్యక్షులు బైకాని మహేందర్ యాదవ్ గారు తీవ్రంగా ఖండిస్తూ, ఒక బాధ్యతాయుతమైన దేవాదాయ శాఖ మంత్రి పదవిలో ఉండి, "జై శ్రీరామ్ అంటే పైసలు వస్తాయా?" అని అవహేళనగా మాట్లాడటం కోట్లాది మంది హిందువుల, రామభక్తుల మనోభావాలను దెబ్బతీయడమే. మంత్రి గారిని మేము సూటిగా ఒకటే ప్రశ్నిస్తున్నాము: "జై సోనియమ్మ, జై ఇందిరా గాంధీ, జై ప్రియాంక గాంధీ" అని మీరు నినాదాలు చేస్తే మీకు పైసలు ఇస్తారా?రామ నామం హిందువుల విశ్వాసానికి, ఆత్మగౌరవానికి ప్రతీక. మంత్రి వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, హిందువులకు మరియు రామభక్తులకు బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాము.తక్షణమే క్షమాపణలు చెప్పని పక్షంలో, రామభక్తుల ఆగ్రహానికి గురికాక తప్పదు. దీనికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని, మంత్రి దిష్టిబొమ్మలను దహనం చేస్తామని తీవ్రంగా హెచ్చరిస్తున్నాము.

## ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర మే 7(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకొనే ఆపద్భాంధవుడు మన మేడిపల్లి సత్యం అన్నా చొప్పదండి నియోజకవర్గం, గంగాధర మండలం, ఉప్పరమాల్యాల గ్రామానికి చెందిన లంకదాసరి శంకర్ కూతురు రిషాశ్రీ కి వైద్య ఖర్చులకి డబ్బులు లేవు అని ఎమ్మెల్యే గారికి తెలుపగా తక్షణమే వారు స్పందించి నిమ్స్ ఆసుపత్రి హైదరాబాద్ లో వైద్య ఖర్చుల నిమిత్తం ఐదు లక్షల రూపాయలు (500000/-) LOC ని వారి కుటుంబ సభ్యులకు అందచేసిన గౌరవ చొప్పదండి శాసనసభ్యులు డా॥ మేడిపల్లి సత్యం.

## జనార్ధన్ రెడ్డిని పరామర్శించిన మాజీ సర్పంచులు



**గంగాధర మే 7(పీసీడబ్ల్యూ న్యూస్):**కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో ఈరోజు గంగాధర ఎంపీఓ గా పనిచేసిన జనార్దన్ రెడ్డి గారి తల్లి (అమ్మ) గారు మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ లు మేచినేని నవీన్ రావు ,వేముల దామోదర్,ఎండి నజీర్ హుస్సేన్,శ్రీమల్ల మేగరాజ్,జోగు సాగర్,వడ్లూరి అదిమల్లు,పాల్గొన్నారు.

## గోవుల సంరక్షణకు చర్యలు తీసుకోవాలి




**హైదరాబాద్, మే 07(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో గోవధ నిరోదక చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసి గోవుల రక్షణకు తగు చర్యలు తీసుకోవాలని లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ట్రస్టీ రితీష్ జాగిర్దార్, శ్రీ జైన్ సేవా సంఘ్ హైదరాబాద్ పీఆర్ఓ ప్రవీణ్ పాండ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రాష్ట్ర డిజిపి సివి ఆనంద్ ఐపిఎస్ ను కలిసి విజ్ఞప్తి చేసినట్లు వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా విచ్చలవిడిగా గోవులను హైదరాబాద్ నగరానికి తరలించే అవకాశం ఉన్నందున ఎక్కడిక్కడ చెక్ పోస్టులను ఏర్పాటు చేసి అక్రమంగా గోవులను తరలించకుండా పోలీస్ సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేయాలని వారు కోరారు. నిత్యం వేలాధి పశువులను వధిస్తుండటంతో గోవుల సంతతి తగ్గిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయానికి వెన్నెముకగా ఉన్న పశువులు మన ఆర్థిక వ్యవస్థకు జీవనాధారమని, శతాబ్దాలుగా మానవ మనుగడకు, సమాజానికి గోవులు ఎన్నో రకాలుగా ఉపయోగపడుతున్నాయని అన్నారు.

## శ్రీరామ్ నాయక్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు

### - తెలిపిన బిఅర్ఎస్ నాయకులు బాధే నాగన్న, బోడ శ్రీనునాయక్



**కురవి మే 07 (పి.సి.డబ్ల్యూ న్యూస్):** మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మేనల్లుడు, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు గూగులోత్ శ్రీరామ్ నాయక్ పుట్టినరోజు సందర్భంగా కురవి మండల కేంద్రంలోని భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి, అనంతరం భక్తులకు పులిహోర లడ్డు అందించి, శ్రీరాం నాయక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కురవి మండల బిఆర్ఎస్ నాయకులు బోడ శ్రీను నాయక్ ,బాధేనగన్న పాల్గొన్నారు.

## గంగాధర మండలం వెంకటాయపల్లి స్టేజి వద్ద రైతుల ధర్నా



**గంగాధర మే 7(పీసీడబ్ల్యూ న్యూస్):**కరీంనగర్ జిల్లా గంగాధర మండలం వెంకటాయపల్లి స్టేజి సమీపంలో కరీంనగర్‌జగిత్యాల ప్రధాన రహదారిపై రైతులు రాస్తారోకో ధర్నా నిర్వహించారు. కొనుగోలు కేంద్రాలలో 20 రోజుల క్రితం పోసిన వరి ధాన్యాన్ని ఇప్పటికీ కొనుగోలు చేయకపోవడంతో పాటు తూకాల్లో అక్రమాలు జరుగుతున్నాయని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతులు తెలిపిన వివరాల ప్రకారం, బస్తాకు 41 కిలోలు మాత్రమే ఉండాల్సిన వడ్లను 42.200 కిలోలు తూకం వేస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా ఇప్పటివరకు కేవలం రెండు లారీల వడ్లను మాత్రమే రైస్ మిల్లులకు తరలించారని, అక్కడికి చేరుకున్న తర్వాత కూడా బస్తాకు కిలో చొప్పున సుమారు 700 కిలోల వరకు తరుగు తీశారని వాపోయారు. దీంతో రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.. దాదాపు అరగంట పాటు కొనసాగిన ఈ ధర్నాతో కరీంనగర్‌జగిత్యాల రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, ఎలాంటి కొర్రీలు లేకుండా వెంటనే వడ్ల కొనుగోళ్లను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.సమాచారం అందుకున్న గంగాధర ఎస్సై వంశీకృష్ణ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడారు. పై అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నాను విరమించారు.

## పీఎం కుసుం పథకం ఎవరిది..? పీఎం ఫోటో పెట్టరా...?

- అధికారుల, ప్రభుత్వ తీరుపై మండిపడ్డ మాజీ ఎంపీటీసీ రంగు రంగు భాస్కరాచారి... - సమావేశం బహిష్కరణ...




**మానకొండూర్ మే 07(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రైతు వారము ప్రోగ్రాంలో భాగంగా గురువారం రోజున గంగిపల్లి గ్రామంలో ధన లక్ష్మి దాన్య విత్తన రైతు పరస్పర సహకార పరిమిత సంఘం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో స్థానిక మాజీ ఎంపిటిసి రంగు భాస్కరాచారి అధికారుల తీరుపై మండిపడ్డారు. వ్యవసాయ క్షేత్రాలు., సౌర విద్యుత్ కేంద్రాలు (పీఎం కుసుం పథకం) అంశంపై సమావేశం చేపట్టినప్పుడు, ఆ పథకాన్ని ప్రవేశపెట్టింది ఎవరు..? ఆ పథకం ద్వారా నిధులు అందిస్తుంది ఎవరు..? అనే విషయంపై అధికారులకు అవగాహన లేదా? అని రంగు భాస్కరాచారి ప్రశ్నించారు. పూర్తిస్థాయి కేంద్ర ప్రభుత్వ నిధులతో పీఎం కుసుం పథకం అమలవుతుందని, అలాంటప్పుడు కనీసం దేశ ప్రధాని ఫోటో పెట్టక పోవడం అధికారులకు తగదన్నారు. పీఎం కుసుం పథకం ద్వారా పూర్తిస్థాయి కేంద్ర ప్రభుత్వ నిధులతో రైతులకు సోలార్ పంపుసెట్లు సబ్సిడీతో అందిస్తుందని ఆయన తెలిపారు. అలాంటి గొప్పనైన పథకం అమలు చేయడానికి, విధివిధానాలు తెలియజేయడానికి సమావేశం ఏర్పాటు చేసినప్పుడు, ఆ పథకాన్ని ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం, పీఎం నరేంద్ర గురించి చెప్పకపోవడం, ప్రోగ్రాం బ్యానర్లో పీఎం ఫోటో పెట్టకపోవడం భావ్యం కాదన్నారు. అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి తొత్తులుగా మారారని రంగు భాస్కరాచారి ఘాటు వ్యాఖ్యలు చేసి, సమావేశాన్ని బహిష్కరించి వెళ్లిపోయారు.

## గద్దపాకలో సంతాప పరామర్శ: యాదవ చైతన్య వేదిక నాయకుల సందర్శనం..



**శంకరపట్నం మే 7(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం గద్దపాక గ్రామ సర్పంచ్ మరియు సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కొయ్యడ పరుశరాములు యాదవ్ తండ్రి కొయ్యడ ఐలయ్య ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో యాదవ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గొర్ల ఐలేష్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కుల శ్రీనివాస్ యాదవ్ గద్దపాక గ్రామానికి చేరుకొని పరుశరాములు యాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఇలాంటి విషాద సమయంలో ధైర్యంగా ఉండాలని కుటుంబానికి మనోధైర్యం ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో యాదవ చైతన్య వేదిక నాయకులు బరిగే కుమార్ స్వామి యాదవ్, బిక్షపతి యాదవ్, ఐలయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుపై తప్పుడు ఆరోపణలు ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన

- డాక్టర్ వీరన్న బహిరంగ క్షమాపణ చెప్పాలంటూ జర్నలిస్టుల హెచ్చరిక
- సీనియర్ జర్నలిస్టులు మంద ప్రకాష్, బానోత్ దేవేందర్ నాయక్, మడ్డి వీరన్న గౌడ్



**కురవి, మే 7 (పి.సి.డబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలో జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ జర్నలిస్టు సహదేవ్‌పై కాంగ్రెస్ పార్టీ నాయకుడు డాక్టర్ వీరన్న చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తూ అంబేద్కర్ సెంటర్ వద్ద ఆందోళన చేపట్టారు. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టులు నిజాలను వెలుగులోకి తీసుకురావడం తమ బాధ్యత అని, అలాంటి వారిపై వ్యక్తిగత కక్షతో తప్పుడు ఆరోపణలు చేయడం సరైంది కాదని పేర్కొన్నారు. మే 5న కురవి భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో బీజేపీ ఎంపీ రఘునందన్ రావుతో కలిసి డాక్టర్ వీరన్న ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఘటన రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో ప్రజల్లో వ్యక్తమైన అనుమానాలు, రాజకీయ పరిణామాలను ఆధారంగా చేసుకొని "జనం వాయిస్" పత్రికలో ప్రచురితమైన వార్తను వక్రీకరిస్తూ జర్నలిస్టు సహదేవ్‌పై డబ్బులు అడిగాడని, ఇవ్వకపోవడంతో తప్పుడు కథనాలు ప్రచారం చేశాడని సోషల్ మీడియాలో ఆరోపణలు చేయడం అన్యాయమని జర్నలిస్టులు మండిపడ్డారు. సమాజానికి నిజాలను తెలియజేయడం మీడియా బాధ్యత అని, ప్రజల్లో ఉన్న చర్చలు, రాజకీయ పరిణామాలను వార్తల రూపంలో ప్రచురించడం జర్నలిజం ధర్మమని వారు స్పష్టం చేశారు. అలాంటి బాధ్యతాయుతమైన పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులపై ఆధారరహిత ఆరోపణలు చేయడం ద్వారా మీడియా స్వేచ్ఛను దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ, "వార్త రాసినందుకు వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. నిజాలను వెలుగులోకి తెచ్చే మీడియాపై ఒత్తిడి తేవాలని చూస్తే జర్నలిస్టు సంఘాలు చూస్తూ ఊరుకోవు" అని హెచ్చరించారు. డాక్టర్ వీరన్న వెంటనే జర్నలిస్టు సహదేవ్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో దశలవారీగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని జర్నలిస్టులు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో మీడియా స్వేచ్ఛను కాపాడేందుకు తాము ఐక్యంగా పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు మంద ప్రకాష్, మడ్డి వీరన్న, సక్రం నాయక్, యువరాజ్ నాయక్, కమటం నాగేశ్వరరావు, గండమాల రోశయ్య, బానోత్ దేవేందర్ నాయక్, కొల్లూరి గణేష్, రంజీత్, బత్తిని సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిలో ఎంపీడీవోల పాత్ర కీలకం

- క్షేత్రస్థాయిలో నిత్యం తనిఖీలు నిర్వహించాలి
- గ్రామపంచాయతీ కార్యదర్శులను భాగస్వామ్యులను చేస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి: జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్



**మహబూబాబాద్ జిల్లా మే07(పి.సి.డబ్ల్యూ న్యూస్):** గ్రామాల అభివృద్ధిలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారుల పాత్ర కీలకం అని, ప్రతిరోజు క్షేత్రస్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సానిటేషన్, త్రాగునీరు సరఫరా, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాల అమలు, పెన్షన్ పరిశీలన ఆమోదం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతి, ఓవర్ వాటర్ హెడ్ ట్యాంకర్, పరిశుభ్రత, మిషన్ భగీరథ నీరు సరఫరా, తదితర ప్రతి విభాగానికి సంబంధించిన పనులలో గ్రామపంచాయతీ కార్యదర్శులను భాగస్వామ్యులను చేస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీడీవోలకు సూచించారు, పేదవాడి సొంత ఇంటి కల సహకారం చేయడం కోసం ప్రభుత్వం కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరును నిబంధన ప్రకారం కమిటీల ద్వారా మంజూరు చేసి అందించాలని ఇప్పటికే మంజూరు చేసిన వాటి వివరాలను ఆన్లైన్లో నమోదు చేస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు, మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన నీరును అందిస్తూ ఇతర నీటి వనరులను ఏర్పరుచుకోవాలని 9ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు, గ్రామస్థాయిలో ఉన్న ప్రతి ఓవర్ హెడ్ ట్యాంకులు క్లీన్ చేపిస్తూ ఉండాలని, శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. గ్రామస్థాయిలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని, లేబర్ టర్నోవర్ పెంచాలని తెలిపారు.అంతర్గత రోడ్ల, అభివృద్ధి పనులు పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలు, క్రీడా ప్రాంగణాలు, తదితర సదుపాయాలను ప్రజలకు అందిస్తూ పచ్చదనం పరిశుభ్రత పాటించాలని తడి చెత్త పొడి చెత్త వేరు చేసే విధంగా ప్రతిరోజు ఉదయం కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.గ్రామాలు, పట్టణాల అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకంగా ఉండాలని, అందుకు అంకిత భావంతో పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో, (హౌసింగ్ పీడీ) పురుషోత్తం, అన్ని మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

- గడువులోగా పూర్తి చేసి లబ్ధిదారులకు గృహప్రవేశాలు నిర్వహించాలి
- సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఆదేశం

**సత్తుపల్లి, మే 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ నియోజకవర్గ ప్రత్యేక అధికారి సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని ఎంపీడీవోలు హౌసింగ్ ఏఈలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంజూరైన ఇండ్లు, పూర్తయిన ఇండ్లు, వివిధ నిర్మాణ దశల్లో ఉన్న ఇండ్ల వివరాలను అధికారులతో సమగ్రంగా పరిశీలించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసి లబ్ధిదారులకు గృహప్రవేశ కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో ఎటువంటి ఆలస్యం చోటుచేసుకోకుండా ప్రతి దశలో పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా నాణ్యతతో కూడిన ఇండ్ల నిర్మాణం పూర్తయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సబ్-కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో అధికారులు తమ పరిధిలో జరుగుతున్న నిర్మాణ పనుల పురోగతిని వివరించారు.

# వంశపారంపర్య క్యాన్సర్లపై 'యశోద'లో ఆశాకిరణం

**● క్యాన్సర్‌పై విజయం మన చేతుల్లోనే ● ముందస్తు నిర్ధారణతో క్యాన్సర్‌పై విజయానికి వైద్యుల పిలుపు ● ఆధునిక వైద్యంతో చిగురిస్తున్న కొత్త ఆశలు..! ● భయం వద్దు.. అవగాహనతో ముందే మేల్కొందాం ● సోమాజిగూడ యశోద హాస్పిటల్ ప్రముఖ ఆంకాలజిస్ట్ వైద్యులు డాక్టర్ హరీష్ కంచర్ల భరోసా**



**ఖమ్మం ప్రతినిధి, మే 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రాణాంతకమైన క్యాన్సర్ మహమ్మారిపై పోరాటంలో వైద్య శాస్త్రం నేడు అద్భుత శిఖరాలను అధిరోహించింది. ఒకప్పుడు 'క్యాన్సర్' అంటే భయంతో కుంగిపోయే రోగులకు, నేటి అత్యాధునిక చికిత్సా విధానాలు పునర్జన్మను ప్రసాదిస్తున్నాయి. ఖమ్మం నగరంలోని యశోద మెడికల్ సెంటర్ నందు గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ కన్సల్టెంట్, ప్రముఖ మెడికల్ ఆంకాలజిస్ట్, హెమటో ఆంకాలజిస్ట్ వైద్యులు డాక్టర్ హరీష్ కంచర్ల మాట్లాడుతూ.. క్యాన్సర్ బాధితుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపే పలు కీలక విషయాలను పంచుకున్నారు. **మారిన జీవనశైలి.. ముందస్తు గుర్తింపుతోనే మేలు :** ప్రస్తుత కాలంలో ఊపిరితిత్తుల క్యాన్సర్ రోగుల తీరులో గణనీయమైన మార్పులు వస్తున్నాయని, కేవలం పొగత్రాగేవారే కాకుండా యువత కూడా ఈ వ్యాధి బారిన పడటం ఆందోళన కలిగించే విషయమని డాక్టర్ హరీష్ పేర్కొన్నారు. ముఖ్యంగా వంశపారంపర్యంగా వచ్చే జన్యుపరమైన కారకాలు ఈ వ్యాధి వ్యాప్తిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు. అయితే, వ్యాధి ముదిరే వరకు వేచి చూడకుండా, కేవలం సాధారణ రక్త పరీక్షల ద్వారా ముందస్తుగా స్క్రీనింగ్ చేయడం వల్ల ప్రమాదంలో ఉన్న వ్యక్తులను గుర్తించవచ్చని, తద్వారా చికిత్స ఫలితాలు అత్యంత మెరుగ్గా ఉంటాయని ఆయన భరోసా ఇచ్చారు. క్యాన్సర్ అంటే కేవలం కీమోథెరపీ మాత్రమే కాదు, నేడు వైద్య రంగం అంతకు మించి అభివృద్ధి చెందిందని డాక్టర్ వివరించారు. టార్గెటెడ్ థెరపీ సాధారణ కణాలకు హాని కలిగించకుండా, కేవలం క్యాన్సర్ కారక జన్యువులపైనే దాడి చేసి వ్యాధిని అరికడుతుంది. ఇమ్యునో థెరపీ మన శరీరంలోని సహజ రోగనిరోధక వ్యవస్థకే శక్తిని ఇచ్చి, క్యాన్సర్ కణాలతో సమర్థవంతంగా పోరాడేలా చేస్తుంది. ఈ ఆధునిక చికిత్సలు రోగుల మనుగడ రేటును పెంచడమే కాకుండా, వారు నాణ్యమైన జీవితాన్ని గడిపేలా చేస్తున్నాయని ఆయన తెలిపారు. ముఖ్యంగా అడ్వాన్స్‌డ్ స్టేజ్‌లో ఉన్న వారికి సైతం ఈ చికిత్సలు సోమాజిగూడ యశోద హాస్పిటల్స్‌లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. క్యాన్సర్ చికిత్స అనేది కేవలం మందులతో ముడిపడి ఉన్నది మాత్రమే కాదు, రోగి యొక్క మానసిక ధైర్యం కూడా ఎంతో ముఖ్యమని ఈ సమావేశం స్పష్టం చేసింది. అత్యాధునిక ఎన్జిఎస్, పిసిఆర్ వంటి రోగ నిర్ధారణ పద్ధతుల ద్వారా ప్రతి రోగికి వారి శరీర తత్వానికి తగ్గట్టుగా 'పర్సనలైజ్డ్' (వ్యక్తిగతీకరించిన) చికిత్సను అందించడం ద్వారా క్యాన్సర్‌ను జయించడం సాధ్యమేనని డాక్టర్ హరీష్ కంచర్ల పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ మేనేజర్ శ్రీధర్ రావు, అసిస్టెంట్ మేనేజర్లు నాగార్జున, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో ఉద్రిక్తత: బిఆర్ఎస్ కార్యాలయంపై బీజేపీ శ్రేణుల దాడి





**కరీంనగర్ టౌన్ మే 7(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లాకేంద్రంలో గురువారం రాజకీయ ఉద్రిక్తత తారాస్థాయికి చేరింది. కరీంనగర్ లోని భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) కార్యాలయం వద్ద ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు, కార్యకర్తలు భారీగా బిఆర్ఎస్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. నిరసన క్రమంగా ఉద్రిక్తరూపం దాల్చడంతో బీజేపీ శ్రేణులు కార్యాలయం వైపు దూసుకెళ్లి ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యాలయం బయట నిలిపి ఉంచిన వాహనాలు, ఫర్నీచర్‌ను కర్రలు, రాడ్లతో ధ్వంసం చేసినట్లు సమాచారం. ఈ ఘటనతో అక్కడి పరిస్థితి ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారి రణరంగాన్ని తలపించింది.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు. అయితే ఇరువర్గాల మధ్య తోపులాట జరగడంతో కొంతసేపు ఉద్రిక్తత కొనసాగింది. అదనపు బలగాలను మోహరించి పోలీసులు పరిస్థితిని కట్టడి చేశారు. ఈ ఘటనతో ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం నెలకొనగా, రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. పోలీసులు కేసు నమోదు చేసి ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది.

# నేడు జగన్నపేటలో ప్రజా దర్బార్

**● జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**




**ములుగు జిల్లా మే 07 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు మే 8వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 4.00 గంటలకు ములుగు మండలం జగన్నపేట వీఖూరా పాఠశాలలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేరుగా ప్రజల సమస్యలను తెలుసుకుని వాటికి పరిష్కార మార్గం చూపడానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సమక్షంలో జగన్నపేట గ్రామంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, గ్రామ పరిధిలోని ఫిర్యాదుదారులు తమ స్థానిక సమస్యలు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన విన్నపాలను ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని ఆయన తెలిపారు.గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ సమస్యలపై దరఖాస్తులను అందజేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ప్రజా దర్బార్ కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా ఎస్పీ, డీఎఫ్ఓ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, ఆర్డీఓ, అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని శాఖల ఇంజనీరింగ్ ఉన్నత అధికారులు, సంబంధిత మండలాల తహాసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తప్పనిసరిగా హాజరు కావాలని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

# ఇండ్ల గణన ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

**తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్లికేరి**

**కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు,అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్.మహేందర్.జి**





**ములుగు జిల్లా మే 07(పిసిడబ్ల్యూ న్యూస్):** జనగణన 2027 కార్యక్రమంలో భాగంగా ఇండ్ల గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్లికేరి అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్లికేరి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, ముఖ్య ప్రణాళిక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంచాలకులు మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు నిర్వహించే ఇండ్ల గణన ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. అన్ని స్థాయిలలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ పూర్తి చేయాలని, 10వ తేదీలోగా ఎన్యుమరేటర్లకు, సూపర్వైజర్లకు మెటీరియల్ కిట్ లు, గుర్తింపు కార్డులు అందజేయాలని తెలిపారు. స్వీయ గణనపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం చేపట్టాలని తెలిపారు. ఇండ్ల గణన శిక్షణకు బ్యాచ్ హాజరు, సి ఎం ఎం ఎస్ పోర్టల్ లో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు,అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్.జి తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు నిర్వహించనున్న ఇండ్ల గణన ప్రక్రియ కొరకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇండ్ల గణన ప్రక్రియలో విధులు నిర్వహించే వారికి అన్ని స్థాయిలలో శిక్షణ పూర్తి చేయడం జరిగిందని, స్వీయ గణనను చేసుకునేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని, ప్రజలందరికీ తెలిసే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు స్వీయ గణనపై అవగాహన కల్పించి లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి పి ఓ ప్రకాష్, ఎస్ ఓ లాల్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సమీకృత కలెక్టరేట్ భవన చివరి దశ సుందరీకరణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



**ములుగు జిల్లా మే 07 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా సమీకృత కలెక్టరేట్ భవన చివరిదశ సుందరీకరణ పనులను జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు పరిశీలించారు. గురువారం ములుగు గట్టమ్మ వద్ద నిర్మిస్తున్న నూతన సమీకృత కలెక్టరేట్ భవన చివరి దశ సుందరీకరణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టర్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జాతీయ జెండా, సమావేశపు గది,స్టేట్ బోర్డ్,ఛాంబర్,లిఫ్ట్, టాయిలెట్స్,గార్డెనింగ్ సుందరీకరణ పనులను పరిశీలించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఒకే చోట ఉండేలా నిర్మిస్తున్న సమీకృత కలెక్టరేట్ భవనం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ ఈ ఈ శ్యామ్ సింగ్, ఏ ఈ, గుత్తేదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణితో ప్రజల సమస్యలకు కాంగ్రెస్ భరోసా

**● ఖమ్మాన్ని ఆధ్యాత్మిక నగరంగా తీర్చిదిద్దే సంకల్పం ● 46 వినతులకు స్పందన ● సుడా చైర్మన్ పువ్వాళ్లకు ఘన సన్మానం... ● ప్రజాసేవకులకు నూతి కృతజ్ఞతాభివందనం**





**ఖమ్మం ప్రతినిధి, మే 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రజల బాధలు వినడమే కాదు... వాటి పరిష్కారానికి అండగా నిలబడటమే నిజమైన ప్రజా పాలన అని మరోసారి చాటిచెప్పుతూ జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో గురువారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ప్రజల విశ్వాసానికి వేదికగా నిలిచింది. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున హాజరై తమ సమస్యలను వినిపించారు. వివిధ అంశాలపై మొత్తం 46 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ప్రతి సమస్యను మానవీయ దృక్పథంతో పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తామని నూతి సత్యనారాయణ గౌడ్ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఖమ్మం నగరాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. ఖమ్మాన్ని "చిన్న తిరుమల"గా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణానికి చేసిన విజ్ఞప్తిని వెంటనే ఆమోదించడం ఆనందదాయకమన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు దేవస్థాన కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం నూతనంగా సుడా చైర్మన్‌గా నియమితులైన పువ్వాళ్ల దుర్గాప్రసాద్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయానికి విచ్చేయగా పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చి, పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, పీసీసీ సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా ఆర్టీఏ సభ్యులు గజ్జెల్లి వెంకన్న తదితరులు కలిసి పువ్వాళ్ల దుర్గాప్రసాద్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ... తన చిరకాల మిత్రుడు, మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్‌కు సుడా చైర్మన్ పదవి రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ నియామకానికి సహకరించిన టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు తదితర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ఎన్నికైన మహ్మద్ ఖాదర్ అలీకి అభినందనలు తెలియజేశారు. పదవీకాలం ముగించుకుంటున్న ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ముక్తార్ జోహారా, కార్పొరేటర్ల సేవలను స్మరించుకుంటూ ప్రజల కోసం వారు చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజాక్షేత్రంలో మరింత సేవచేసి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు సామినేని వెంకటయ్య, వనం ప్రదీప్త చక్రవర్తి (బాబు), జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, గజ్జి సూర్యనారాయణ, తూములూరి లక్ష్మీనరసింహారావు, మలీదు హైమావతి, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, కిలారు అనిల్ కుమార్, దొడ్డా పుల్లయ్య, ప్రభావతిరెడ్డి, కంచర్ల వెంకటనర్సయ్య, పులిబండ్ల చిట్టిబాబు, మూడుముంతల గంగరాజు యాదవ్, బండి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.



# బీరవల్లి బ్రదర్స్ దాతృత్వం... రెండు కుటుంబాలకు 20 వేలు ఆర్థిక సహాయం





**కల్లూరు, మే 7(పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రామంలో ఏ కార్యక్రమమైన మంచైనా చెడైనా మేమున్నామంటూ మానవత్వంతో స్పందించి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో బీరవల్లి బ్రదర్స్ ముందుంటు అందరి దృష్టిని తమ వైపు తిప్పుకుంటున్నారు. యర్ర బోయినపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త బీరవల్లి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ బీరవల్లి రఘు సోదరులు ఇటీవల కాలంలో మృతి చెందిన గూడ సుశీల, బీరవల్లి తిరుపతమ్మ దశదిన కార్యక్రమానికి వారి కుటుంబ సభ్యులకు ఒక్కొక్క కుటుంబానికి పదివేల రూపాయల చొప్పున 20 వేలు రూపాయలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న కుటుంబాల పరిస్థితి తమకు తెలుసని అన్నారు. ఎన్నో కష్టాలను అనుభవించిన రోజులను ఇంకా మర్చిపోలేదని అందుకే ఆపద వచ్చిన వారికి తమకు తోచినంత సహాయం చేసి ఆదుకోవాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు. కాలం కలిసోచ్చి దేవుడు ఆశీర్వదిస్తే భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో (టీవీఎల్) నరసింహారావు, బీరవల్లి కృష్ణయ్య, కటుకూరి వెంకటేశ్వర్లు( కె.వి) తాళ్ల వెంకటి, బీరవల్లి నరసింహారావు, బీరవల్లి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

PCW తెలుగు దినపత్రిక

# దేశానికి ఏకైక ప్రత్యామ్నాయం బీజేపీ

- ప్రధాని మోదీ బహిరంగసభను జయప్రదం చేయాలి
- తడిసిన ధాన్యం కొనడంలో కాంగ్రెస్ సర్కారు విఫలం
- కేంద్రంపై నెపం నెట్టి పబ్బం గడుపుకుంటున్న కాంగ్రెస్ సర్కారు
- జిల్లాలో ముగ్గురు మంత్రులున్నా కొరవడిన సమన్వయం
- పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో నిరంకుశ పాలన అంతం
- మీడియా సమావేశంలో బీజేపీ జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి

**ఖమ్మం ప్రతినిధి, మే 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :** దేశానికి ఏకైక ప్రత్యామ్నాయం బీజేపీ మాత్రమే నని, యావత్ ప్రపంచమే గర్వించదగ్గ మహా నాయకుడిగా, వరుసగా మూడోసారి భారత ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి దేశాన్ని ప్రగతి పథంలోకి నడిపిస్తున్న నరేంద్ర మోదీ ఈ నెల 10వ తేదీన హైదరాబాద్‌లో పర్యటించనున్నారని, ఈ పర్యటనను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని బీజేపీ జాతీయ నాయకులు, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల కో–ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన బీజేపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన జాతీయ, రాష్ట్ర, స్థానిక రాజకీయ పరిణామాలపై విస్తృతంగా మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 10వ తారీఖు మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాద్ చేరుకుంటారని, ఈ సందర్భంగా సుమారు రూ. 8 వేల కోట్ల భారీ వ్యయంతో చేపట్టనున్న పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపనలు చేయడంతో పాటు, ఒక ప్రైవేట్ ఆసుపత్రిని కూడా జాతికి అంకితం చేస్తారని వెల్లడించారు. అనంతరం సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే అతిభారీ బహిరంగసభలో ప్రధాని పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారని తెలిపారు. ఈ చారిత్రాత్మక సభకు ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. దేశ ఆర్థిక వ్యవస్థను అత్యంత శక్తివంతంగా తీర్చిదిద్దుతూ 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్' అనే ఉన్నతమైన మూలమంత్రంతో మోదీ పాలన సాగుతోందని సుధాకర్‌రెడ్డి కొనియాడారు. ఆత్మనిర్భర్ భారత్, వికసిత్ భారత్ అనే ఉదాత్తమైన లక్ష్యాలతో 140 కోట్ల మంది భారతీయుల సంక్షేమమే ధ్యేయంగా ప్రధాని అహర్నిశలు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా దేశ పునాదులైన రైతులు, పేదలు, యువత, మహిళలు అనే నాలుగు ప్రధాన స్తంభాల ప్రాతిపదికన దేశ సుపరిపాలన కొనసాగుతోందన్నారు. ప్రపంచానికే మార్గదర్శిగా నిలుస్తున్న ప్రధాని నాయకత్వంలో భారతదేశం అనేక క్లిష్టమైన సంక్షోభాలను అత్యంత సమర్థవంతంగా ఎదుర్కొని దేశ సార్వభౌమత్వాన్ని నిలబెట్టిందని ఆయన స్పష్టం చేశారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లోనూ దేశ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకున్న ఘనత నరేంద్ర మోదీ ప్రభుత్వానిదేనని గుర్తుచేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్, గత పదేళ్లు పాలించిన ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల తీరుపై సుధాకర్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ రెండు పార్టీలు రైతుల సమస్యలను గాలికొదిలేసి కపట నాటకాలు ఆడుతున్నాయని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో అకాల వర్షాల వల్ల వరి, మొక్కజొన్న తదితర పంటలు తడిసిపోయి, చేతికొచ్చిన పంట నేలపాలై రైతాంగం తీవ్ర ఆందోళనలో ఉంటే, ఈ ప్రభుత్వాలు కనీసం వారిని ఓదార్చే పరిస్థితిలో లేవని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఎన్నికల ముందు సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తామన్న హామీ



నేడు నీటిమూటగా మారిందని విమర్శించారు. ధాన్యం కొనుగోళ్లలో తమ చేతగానితనాన్ని, వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు కేంద్రంపై నెపం నెట్టడం రాష్ట్ర ప్రభుత్వానికి ఒక పరిపాటిగా మారిందని ఆయన దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం అడిగినంత ధాన్యం కొనుగోలు చేసేందుకు కేంద్రం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందని, కానీ ఆ దిశగా రాష్ట్ర పాలకులకు చిత్తశుద్ధి లేదని ఆయన స్పష్టం చేశారు. స్థానిక పరిస్థితులపై మాట్లాడుతూ.. ఒక్క ఖమ్మం జిల్లాలోనే ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ, ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. మంత్రుల మధ్య కనీస సమన్వయం లోపించి జిల్లాలో పరిపాలన పూర్తిగా కుంటుపడిందని విమర్శించారు. కనీసం ప్రజల అవసరాలు తీర్చే వేసవి కార్యాచరణ ప్రణాళికను కూడా ప్రభుత్వం అమలు చేయలేకపోయిందని, తీవ్రమైన తాగునీటి ఎద్దడితో ప్రజలు అల్లాడుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆరోపించారు. ఇదే సమావేశంలో ఇతర రాష్ట్రాల రాజకీయ పరిస్థితులపై కూడా సుధాకర్‌రెడ్డి సుదీర్ఘంగా స్పందించారు. పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో తీవ్రస్థాయిలో అరాచక, ప్రజా వ్యతిరేక పాలనకు ప్రజలు చరమగీతం పాడారన్నారు. తమిళనాడులో డీఎంకే–కాంగ్రెస్ కూటమి గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన 502కు పైగా హామీలను పూర్తిగా తుంగలో తొక్కి, అవినీతి పాలన సాగించారని మండిపడ్డారు. పశ్చిమ బెంగాల్‌లో అయితే ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పూర్తి నియంతృత్వ, రాక్షస పాలన సాగిస్తున్నారని తీవ్ర స్థాయిలో విమర్శించారు. విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్, శ్యామప్రసాద్ ముఖర్జీ లాంటి ఎందరో మహనీయులు జన్మించిన ఆ పుణ్యభూమిలో నేడు అరాచకాలు, స్మగ్లింగ్, డ్రగ్స్ మాఫియాతో టీఎంసీ నాయకులు బెంగాల్ గొప్ప సంస్కృతిని సర్వనాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లోనూ ఆ రాష్ట్ర ప్రజలు ప్రధాని మోదీ అందిస్తున్న ధర్మబద్ధమైన పాలనను కోరుకుంటున్నారని, అందుకే గతంలో అక్కడ కేవలం రెండు స్థానాలకు మాత్రమే పరిమితమైన బీజేపీ బలం నేడు 207 స్థానాలతో అఖండ మెజారిటీ సాధించామన్నారు. అలాగే అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో ఎన్డీయే కూటమి చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలు ముచ్చటగా మూడోసారి బ్రహ్మరథం పట్టారని గుర్తు చేశారు. కేరళలో సైతం దశాబ్దాలుగా పాలిస్తున్న ఎల్డీఎఫ్, యూడీఎఫ్ ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలు గమనిస్తున్నారని, అక్కడి ప్రజలు కూడా ప్రత్యామ్నాయం వైపు చూస్తున్నారని అన్నారు. దేశానికి, రాష్ట్రానికి సుస్థిరమైన, అవినీతి రహితమైన ఏకైక ప్రత్యామ్నాయం కమలదళం మాత్రమేనని పొంగులేటి సుధాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. అనంతరం మాజీ సైనికులు డి పాండు రంగయ్యా, అబ్దుల్ రషీద్, అంబటి సురేష్, మెహబూబ్, జై హనుమంతరావు లను సన్మానం చేశారు. ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర నాయకులు సన్నే ఉదయ ప్రతాప్, డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, భాగ్యరెడ్డి, రుద్ర ప్రదీప్, నున్నా రవి, శ్యామ్ సుందర్ నాయక్, రవి రాథోడ్, శాసనాల సాయిరాం, అత్తి విజయారెడ్డి, మణి, దార్ల మల్లేశ్వరి, వెంకట రమణ, బొమ్మకంటి సంజయ్, పాలెపు రాము తదితరులు పాల్గొన్నారు.


# రైతులు రసాయన పద్ధతిని వీడి సేంద్రియ పద్ధతిలోకి మారాలి




- వెల్లడించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- హనుమకొండ ఆర్ట్స్ కాలేజీ మైదానంలో ఏర్పాటు చేసిన మెగా రైతు మేలా..
- భారీ ఎత్తున హాజరైన కస్టర్డ్ రైతులు

**తొర్రూరు ప్రతినిధి, మే 7(పీసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రాష్ట్ర స్థాయి మేగ రైతు మేళాను హనుమకొండ జిల్లాలోని ఆర్ట్స్ కాలేజీ మైదానంలో 5,6,7 తేదీలలో రైతు మేలాను నిర్వహించారు. ఈ రైతు మేళాకు జిల్లాలోని ఆర్టీసీ డిపోల నుండి రైతుల కొరకు డిపోకు 18 బస్సులు ఏర్పాటుచేసి భారీ ఎత్తున రైతులు రైతుల సభకు హాజరై సభను విజయవంతం చేశారు. మూడు రోజుల కార్యక్రమంలో రైతు మేళాను ఏర్పాటుచేసిన అనేక వ్యవసాయ పనిముట్లు ,పాడి సంబంధించిన పశువులను పక్షులను, వరి నాట్లు వేసే పరికరాలు ,కోసే పరికరాలు ట్రాక్టర్లు ఇలా అనేక పరికరాలను ప్రదర్శనకు రైతుల కోసం ఏర్పాటు చేశారు. సబ్సిడీ పద్ధతిలో వీటిని రైతులకు అందించే విధంగా ఉన్నాయని అన్నారు. 7 తేదీ గురువారం మెగా రైతు మేళ ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. రాష్ట్రంలోని మంత్రులు, శాసనసభ్యులు, ఐఏఎస్ అధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. రాష్ట్రస్థాయి మెగా రైతు మేళ ప్రజాపాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రసంగిస్తూ రైతులు వారి పంటల కోసం అనేక రసాయనాలను పంట పొలాలలో వేస్తున్నారని ఇలా చేస్తే భూసారం పూర్తిగా నశించి బీహార్ తరహా రాష్ట్రంగా మన తెలంగాణ కూడా మారే అవకాశాలు ఉన్నాయని రైతులకు గుర్తు చేశారు. మంచి పంటను తీయాలని ఉద్దేశంతో యూరియా అవసరం లేకున్న మోతాదుకు మించి పంట పొలాల్లో వెదజల్లుతున్నారని ఇలా చేస్తే పంట పచ్చగా ఉంటుందని ఆలోచనతో రైతులు యూరియాను చల్లడం సరైన పద్ధతి కాదని గుర్తు చేశారు. రాష్ట్రంలో వరి ధాన్యంతో పాటు మొక్కజొన్న పంట కూడా భారీ ఎత్తున పంటలు పండి వ్యవసాయ మార్కెట్లోకి తీసుకువస్తున్నారని గుర్తు చేశారు. గతంలో ఉన్న వ్యవసాయ భూమిని కాకుండా కొండలు ,గుట్టలు, కంప చెట్లను తొలగించి వ్యవసాయానికి ఆ భూమిని ఉపయోగిస్తున్నారని దీనితో పంటలు దిగుబడి ఎక్కువ రావడం జరుగుతుందని అన్నారు. రైతులు ఇప్పటికైనా రసాయన పద్ధతిని వీడి సేంద్రియ పద్ధతిలోకి మారాలని ఎప్పటికీ ఒకే పంటలు వేసి భూసారాన్ని చెడగొట్టుకునే బదులు ప్రత్యామ్నాయంగా పంటల మార్పిడి చేసుకొని భూసారాన్ని పెంచుకునే విధంగా చూడాలని రైతులను వారు కోరారు. మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన లావణ్య రెడ్డి సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేస్తున్నారని వారితో రైతులకు ఆమె చేసే విధానాన్ని తెలపాల్సిందిగా కోరారు. సేంద్రియ పద్ధతిలో చేస్తున్న మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన లావణ్య రెడ్డి 11 రూపాయల లాభంతో మొదలుపెట్టిన వ్యవసాయం ఇప్పుడు 11 లక్షల రూపాయల లాభం వస్తుందని సేంద్రియ పద్ధతిలో ఎలాంటి పంటలు వేయాలి, ఎలా దిగుబడి తీసుకోవాలి రైతులను ఎలా మారాలి రసాయనాలు లేకుండా ఎలా సేంద్రియ పద్ధతిలో మనం తయారు చేసుకునే మందులు లేకుండా తయారు చేసే వాటి వివరాలు క్షుణ్ణంగా రైతులకు వివరించారు .అదేవిధంగా మరో మహిళ రైతు తన ఎకరం భూమిలో మిర్చి సాగు చేసి ఎకరానికి 37 క్వింటాల మిర్చిని తీసి ఆదర్శంగా నిలిచారు .మండలానికి చెందిన మరో రైతు అధిక దిగుబడిని పామాయిల్ పంటను తీసి









అందరికీ ఆదర్శంగా నిలిచారని గుర్తు చేశారు. తొర్రూరు డివిజన్ నుండి ఆర్టీసీ బస్సులు 18 బస్సులలో అనేక మంది రైతులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. తొర్రూరు డివిజన్లోని మాటేడు, కంటాయపాలెం ,అరిపిరాల, అమ్మాపురం , వెలికట్ట ఏఈఓ ల ఆధ్వర్యంలో 36 మంది రసాయనాల పద్ధతి కస్టర్డ్ రైతులు హాజరు కాగా తొర్రూర్ మండలం గుర్తుర్ గ్రామానికి చెందిన సేంద్రియ పద్ధతిలో పంటలు పండించే రైతు తిరునాహరి మనోహర స్వామి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. తొర్రూర్ మండలం నుండి వచ్చిన రైతులకు సేంద్రియ పద్ధతిలో ఎలాంటి పంటలు పండించుకోవాలని రైతులకు సూచనలు కూడా ఇచ్చారు. ఎవరైనా సరే సేంద్రియ పద్ధతిలో పంటలు పండించుకునే వారికి సలహాలు సూచనలు కూడా ఇవ్వబడతాయి మీ ఇంటి పంటను మీరే మీ పెరట్లో కాని కొద్దిగా స్థలం ఉన్న మీ ఇంటి కొరకు సేంద్రియ పద్ధతిలో పంటలు పండించుకోవచ్చు ఎవరికైనా సరే సలహాలు సూచనలు కావాలనుకున్నవారు సేంద్రియ పద్ధతిలో పంటలు పండించుకునేవారు 8186872002 ఈ నెంబర్ను సంప్రదించవచ్చు. హనుమకొండలో ఏర్పాటుచేసిన రాష్ట్ర స్థాయి మేఘ రైతు మేలాకు భారీ ఎత్తున పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులను ఏర్పాటు చేశారు. సమావేశానికి వచ్చిన ప్రతి వ్యక్తికి అల్పాహారం తో పాటు భోజన సదుపాయాలను కూడా ఏర్పాటు చేశారు. ఇంత మంచి కార్యక్రమాలను ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు మెగా మేళాను నిర్వహించిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు వచ్చిన రైతులు తెలియజేశారు. పాడి పశువులలో కొన్ని సంకరజాతి ఆవులు రైతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# సేవకు ప్రతిరూపం..

- ప్రాణదానంలోనూ ప్రథమం
- నర్సింగ్ అధికారుల రక్తదాన యజ్ఞం
- ప్రపంచ నర్సింగ్ దినోత్సవం వేళ ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో అద్భుత ఘట్టం..
- రక్తహీనత బాధితులకు అండగా నిలిచిన 'శ్వేత వర్ణ' యోధులు

**ఖమ్మం ప్రతినిధి, మే 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :** నర్సు అంటే కేవలం రోగికి సేవ చేసే చేయి మాత్రమే కాదు.. కష్టకాలంలో ప్రాణాన్ని నిలబెట్టే ధైర్యం. ప్రపంచ నర్సింగ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఖమ్మం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్లో తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన రక్తదాన శిబిరం ఈ నిజాన్ని మరోసారి నిరూపించింది. వార్డులలో రోగుల ప్రాణాలు కాపాడే ఈ నర్సింగ్ అధికారులు, తమ రక్తాన్ని ధారబోసి సామాజిక బాధ్యతలోనూ తాము మేటి అని చాటుకున్నారు. తలస్సేమియా, తీవ్ర రక్తహీనతతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న అభాగ్యులకు అండగా నిలవాలనే సదుద్దేశంతో ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ శిబిరాన్ని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. నరేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "సేవకు మారుపేరుగా నిలిచే



నర్సింగ్ సిబ్బంది, రోగుల అవసరాలను గుర్తించి ఈ స్థాయిలో రక్తదానానికి ముందుకు రావడం వారి మానవతా దృక్పథానికి నిదర్శనం అన్నారు. సమాజంలో వారి సేవలు ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలిచిపోతాయి" అని కొనియాడారు.

**స్ఫూర్తిదాయక భాగస్వామ్యం** ఈ శిబిరంలో డాక్టర్ కీర్తిక జీవిత భాగస్వామి మోహన్ సాయి రక్తదానం చేసి యువతకు, తోటి సిబ్బందికి స్ఫూర్తిగా నిలిచారు. ఆసుపత్రి ప్రాంగణమంతా ఒక పవిత్రమైన సేవా వాతావరణం నెలకొంది. తమ విధుల్లో ఎంత బిజీగా ఉన్నప్పటికీ, తోటి మనుషుల ప్రాణాలు కాపాడాలనే తపనతో నర్సింగ్ అధికారులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ సేవా కార్యక్రమంలో హాస్పిటల్ ఆర్ఎంఓ డాక్టర్ రాజేంద్రప్రసాద్, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ నీతిక, డాక్టర్ నజీర్, నర్సింగ్ సూపరింటెండెంట్స్ రత్నకుమారి, రోజమ్మ, పద్మ, లక్ష్మి, అమెలియా మేరీ తదితరులు పర్యవేక్షించారు. తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా బాధ్యులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు: ప్రెసిడెంట్ : సిహెచ్ ప్రవీణ్ కుమార్ వైస్ ప్రెసిడెంట్: యు రవికుమార్ జనరల్ సెక్రెటరీ: వీరేష్ ట్రెజరర్ : మాధవ్ వర్కింగ్ ప్రెసిడెంట్ : రవీంద్రనాయక్ జాయింట్ సెక్రెటరీ: వసుమతి, ఆరిఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ : కొమ్ము నాగరాజు సోషల్ మీడియా కో–ఆర్డినేటర్: ఇసాక్ జాయ్ కన్వీనర్లు : నర్మదాసు, లావణ్య లీగల్ అడ్వైజర్లు ధనమ్మ, భవాని, ఉమా, కళ్యాణి, రాజేశ్వరి, ఈసీ మెంబర్లు పృథ్వీ రాజ్, ఝాన్సీలతో పాటు భారీ సంఖ్యలో నర్సింగ్ అధికారులు పాల్గొని రక్తదానం చేశారు. కత్తి పట్టకుండా యుద్ధం చేసే సైనికులు నర్సులు. వారు చిందించిన ప్రతి రక్తపు బొట్టు, ఆసుపత్రిలో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న అభాగ్యులకు పునర్జన్మను ప్రసాదిస్తుంది. ఈ కార్యక్రమం కేవలం ఒక రక్తదాన శిబిరం కాదు, మానవత్వం బతికే ఉందని చాటిన ఒక గొప్ప సంకేతం.



# ఖమ్మంకు క్రికెట్ కళకు "రఘురాం" కసరత్తు

● స్టేడియం వేటలో ఎంపీ రామసహాయం

● రఘునాథపాలెం మండలం జింకల తండా, ఖమ్మం రూరల్ తల్లంపాడు వద్ద స్వయంగా గుట్టల పైకి ఎక్కి స్థలాల పరిశీలన





**ఖమ్మం ప్రతినిధి, మే 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :** నగర సమీపంలో క్రికెట్ స్టేడియం నిర్మాణానికి కావాల్సిన సాధ్యాసాధ్యాలపై ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా క్రికెట్ అసోసియేషన్ కోరిక మేరకు.. గురువారం ఆయన రఘునాథపాలెం మండలం జింకల తండా సమీపంలో గుట్టల ప్రాంతం, ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు వద్ద హైవే వెంట ఉన్న కొండల ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన చేశారు. స్టేడియం నిర్మాణానికి అనువైన స్థలం కోసం అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. స్టేడియం నిర్మాణానికి విశాలమైన, అనువైన భూమిని గుర్తించే క్రమంలో ఎంపీ రఘురాం రెడ్డి శ్రమను లెక్కచేయకుండా రాళ్లు, రప్పలతో నిండిన గుట్టపైకి కాలినడకన ఎక్కారు. ఎగుడుదిగుడు మార్గాల గుండా ప్రయాణించి, గుట్టపై నుంచి చుట్టుపక్కల ప్రాంతాలను నిశితంగా పరిశీలించారు. ఖమ్మం క్రీడాకారుల కలల ప్రాజెక్టు అయిన క్రికెట్ స్టేడియం నిర్మాణానికి పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు ఎంపీ తెలిపారు. ఈ పర్యటనలో...జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, డీవైఎస్ఓ సునీల్ రెడ్డి, రఘునాథపాలెం ఎమ్మార్వో ఎస్.శ్వేత, ఖమ్మం రూరల్ ఎమ్మార్వో విజయేందర్ రెడ్డి, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన గొంతుకకు 'దళితరత్న' కిరీటం







**ఖమ్మంలో పమ్మి రవికి నీరాజనం**

**జానపద యుద్ధనౌకకు ఆత్మీయ సత్కారం..**

**కళాకారుల పాటలే ప్రాణవాయువుగా సాగిన వేడుక**

**ఖమ్మం ప్రతినిధి, మే 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఏ నేల మీద అయితే తన పాట పుట్టిందో.. ఏ ప్రజల పక్షానైతే తన గొంతు ఎత్తిందో.. అదే ఖమ్మం మట్టి సాక్షిగా జానపద బహుజన యుద్ధనౌక, న్యాయవాది పమ్మి రవికి ఆత్మీయ నీరాజనం లభించింది. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రవీంద్రభారతి వేదికగా ఆయనకు అందించిన 'దళితరత్న' పురస్కారం, కేవలం ఒక వ్యక్తికి దక్కిన గౌరవం కాదు, దశాబ్దాలుగా అణగారిన వర్గాల కోసం శ్రమించిన ఒక నిబద్ధత గల గొంతుకకు దక్కిన గుర్తింపు. గురువారం సాయంత్రం ఖమ్మంలోని మహాత్మ జ్యోతిరావు పూలే ప్రాంగణం భావోద్వేగాల వేదికగా మారింది. పమ్మి రవి ఆత్మీయ మిత్రుల ఆధ్వర్యంలో జరిగిన ఈ అభినందన సభలో, అడుగడుగునా కళాకారుల ఆరాటం, అభిమానుల ఆత్మీయత ఉట్టిపడ్డాయి. ఆట.. పాట.. సామాజిక ఆరాటం, కళాకారుడు సమాజపు నిశ్శబ్దాన్ని బద్దలు కొట్టే ఆయుధం. ఈ సభలో పమ్మి రవి ప్రయాణాన్ని వివరిస్తూ సాగిన ఆటలు, పాటలు సభికులను అబ్బురపరిచాయి. కళాకారుల భవిష్యత్తుకు భరోసా



ఇచ్చేలా, వారి సేవలు సమాజానికి ఎంత అవసరమో చాటిచెప్పేలా ఈ కార్యక్రమం సాగింది. పమ్మి రవి కేవలం న్యాయవాదిగానే కాకుండా, తన కళ ద్వారా సామాజిక చైతన్యాన్ని రగిలించిన వైనాన్ని వక్తలు కొనియాడారు. **ఘనంగా సన్మానానికి తరలివచ్చిన ఉద్యమకారులు** పమ్మి రవి-ధనలక్ష్మి దంపతులను శ్రేయోభిలాషులు, ఉద్యమకారులు, బహుజన సంఘాల ప్రతినిధులు శాలువాలు, పూలదండలు, స్మృతి చిహ్నాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. "కళాకారుడు కనుమరుగైతే ఒక జాతి చరిత్ర మూగబోతుంది. పమ్మి రవి వంటి వారు అటు కోర్టులో న్యాయం కోసం, ఇటు గొంతులో సామాజిక మార్పు కోసం నిరంతరం శ్రమించడం అభినందనీయం" అని పేర్కొన్నారు. **పాల్గొన్న ముఖ్య నేతలు** కళాకారుడు పాగి వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ సభలో ముఖ్య వక్తలుగా న్యాయవాద జేఏసీ నేత బిచ్చాల తిరుమలరావు, జర్నలిస్ట్ నేత చిర్రా రవి,జ్యోతిరావు పూలే ఐడియాలజీ సొసైటీ నేత పెళ్లూరి విజయ్ కుమార్,ముఖ్య నేతలు కత్తి నెహ్రూ, పగడాల నరేందర్, పిసి వీరస్వామి, కార్పొరేటర్ యల్లంపల్లి వెంకట్రావు, ఖమ్మం గర్జన, శేషు ముదిరాజ్, బోజేడ్ల రామ్మోహన్, దూదేకుల సంఘం నేతలు బాషా, గద్దర్ బాషా, గోవింద గురువయ్య, కుమారి, భద్ర, నందు, వెంకటరత్నం, ముత్యం, రమేష్, నాగేంద్రబాబు, విజయ్, మాతంగి రామదాస్, రాంబాబు, సతీష్ తదితర వందలాది మంది అభిమానులు పాల్గొని ఈ వేడుకను జయప్రదం చేశారు. కళాకారుడికి కావాల్సిం ది కేవలం చప్పట్లు కాదు, తన సమాజం నుంచి లభించే గౌరవం. ఖమ్మం గడ్డపై జరిగిన ఈ సత్కారం భావి తరాల కళాకారులకు ఒక గొప్ప స్ఫూర్తిని ఇచ్చింది.

# తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం

● నరేంద్రమోదీ గారి సభను విజయవంతం చేద్దాం

● బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి




**షాద్ నగర్, మే 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :**ఈ నెల 10 వ తేదీన హైదరాబాద్ పేరేడ్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న బహిరంగ సభ కు ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోడీ గారు వస్తున్న సందర్భంగా ఫరూఖ్ నగర్ మండలం కందివనం గ్రామంలో మండల అధ్యక్షులు పిట్టల సురేష్ ఆధ్వర్యంలో పోస్టర్ విడుదల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హాజరై పోస్టర్ విడుదల చేయడం జరిగింది. విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం అని అన్నారు. ఈ నెల 10 వ తేదీన ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ గారు హైదరాబాద్ పేరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే బహిరంగ సభకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు సందీప్, అజయ్, ఆంజనేయులు, ప్రశాంత్, శివ, నవీన్, గణేష్, జశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంపై దాడులు ఆందోళనకరం...

**ప్రశ్నించే గొంతుకలను అణిచివేయలేరు**

**ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్**

**కరీంనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై దాడి దుర్మార్గం**

**"ప్రజల కోసం పోరాడే నాయకులను బెదిరింపులతో ఆపలేరు" అంటూ ప్రభుత్వ తీరుపై మండిపాటు**



**ఖమ్మం ప్రతినిధి, మే 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రజల సమస్యలను ప్రశ్నించే ప్రజాప్రతినిధులపై దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్య వ్యవస్థకే ప్రమాదకర సంకేతమని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ, జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై జరిగిన దాడిని ఆయన ఘాటుగా ఖండించారు. రాజకీయ విభేదాలు సహజమే అయినా, హింసాత్మక చర్యలకు పాల్పడటం సమాజానికి మంచిది కాదన్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేస్తూ మాట్లాడుతూ... ప్రజల తరపున ప్రశ్నించే గొంతుకలను భయపెట్టి మూయించాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. అధికారంలో ఉన్నవారు హింసను ప్రోత్సహించే విధంగా వ్యవహరించడం బాధాకరమైతే, ఇటువంటి ఘటనలపై పోలీసులు మౌనం పాటించడం మరింత ఆందోళన కలిగిస్తోందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం చేసే విమర్శలు, ప్రశ్నలు ప్రజల హక్కుల పరిరక్షణకేనని గుర్తుచేశారు."మా నాయకులపై ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని దాడులు జరిగినా బీఆర్ఎస్ పార్టీ వెనక్కి తగ్గదన్నారు. ప్రజల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం మా పోరాటం నిరంతరం కొనసాగుతుంది" అని తాతా మధుసూదన్ స్పష్టం చేశారు. ప్రజల కోసం కష్టపడే నాయకులపై దాడులు చేయడం ద్వారా ప్రజాభిప్రాయాన్ని మార్చలేరని, ప్రజల మద్దతే తమకు అతిపెద్ద బలమని పేర్కొన్నారు. రాజకీయాలు ప్రజాసేవకు వేదిక కావాలని, ప్రతీకారాలకు కాదు అని ఆయన సూచించారు. రాష్ట్రంలో శాంతి, సామరస్య వాతావరణం నెలకొల్పేందుకు ప్రతి రాజకీయ పార్టీ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని తాతా మధుసూదన్ పిలుపునిచ్చారు.

# పొలాల్లో బీడు భూముల్లో సౌర విద్యుత్...



**నర్సింహులపేట, మే 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో గురువారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఏఈ పాండు నాయక్ రైతులు తమ పంట పొలాల్లో బీడు భూముల్లో సౌర విద్యుత్ ఉత్పత్తి యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అన్నదాత విద్యుత్ ప్రదాత" కార్యక్రమం ద్వారా రైతులను ఆర్థికంగా బలోపేతం చేయాలనే సంకల్పంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకాన్ని తీసుకొచ్చాయని తెలిపారు పంట చేలల్లో సౌర విద్యుత్ యూనిట్లు ఏర్పాటు చేసుకోవడం వల్ల రైతులు విద్యుత్ అవసరాలను తాము తీర్చుకోవడంతో పాటు అదనపు విద్యుత్ను గ్రిడ్కు విక్రయించి ఆదాయం పొందే అవకాశం ఉంటుందని వివరించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ రాయితీలు, సబ్సిడీలను వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది, పలు గ్రామాల సర్పంచులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈజీఎస్ నిధులతో అంగన్వాడీ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ



**- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి**



**నెక్కొండ మే 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :**వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని సాయి రెడ్డిపల్లి గ్రామంలో12 లక్షల రూపాయల ఈజీఎస్ నిధులతో అంగన్వాడి నూతన భవన నిర్మాణనికి భూమి పూజ నర్సంపేట ఎమ్మెల్యే కి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ అంగన్వాడి టీచర్ గ్రామ ప్రజలు. ప్రజా ప్రభుత్వం ప్రజా పాలనలో మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్న భాగంగా మహిళ అంగన్వాడి భవన నిర్మాణంనెక్కొండ మండలం లోని సాయిరెడ్డి పల్లి గ్రామపంచాయతీ పరిధిలో 12 లక్షల రూపాయలతో ఈ జి ఎస్ నిధులతో అంగన్వాడి బిల్డింగ్ శంకుస్థాపన చేసి భూమి పూజ చేసిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లావుడ్య తిరుమల్ చౌహన్ సాయిరెడ్డిపల్లి సర్పంచ్ బండారుపల్లి వినయ్ కుమారి, శ్రీనివాస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భక్తి అశోక్ నెక్కొండ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిచ్చ నాయక్ రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి ఏ జి పి బండి శివకుమార్ పత్తిపాక సర్పంచ్ సామ్య నాయక్ బంజర పెల్లి సర్పంచ్ భూక్య రమేష్ రాతో పితకాల బోర్డు సర్పంచ్ బాదావ్ సూర్య భాయ్ గుట్లకొండ సర్పంచ్ జనార్ధన్ నాయక్, ఉప సర్పంచ్ పెండ్లి రవి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయికృష్ణ రెడ్ల వాడ ఎంపిటిసి మాలోత్ రవి నెక్కొండ మాజీ ఎంపిటిసి ఈదునూరి ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవరెడ్డి, శివలాల్, రగోత్తం రెడ్డి రమేష్ రాజు సురేష్ నారాయణ మహేందర్ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.




# ఆద్యంతం వినోదభరితం

ఆనంది ఆర్ట్స్ సమర్పణలో దుర్గాదేవి పిక్చర్స్ బ్యానర్‌పై నాగమోహన్ నిర్మాణంలో లావణ్య త్రిపాఠి కొణిదెల, దేవ్ మోహన్ ప్రధాన పాత్రల్లో రానున్న చిత్రం 'సతీ లీలావతి'.తాతినేని సత్య దర్శకత్వం వహించారు. ఈ చిత్రాన్ని ఈనెల 8న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ రిలీజ్ చేయబోతున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం లావణ్య త్రిపాఠి మీడియాతో ముచ్చటించారు.'సతీ లీలావతి' మూవీని ఆల్రెడీ చూశాను. చాలా బాగుంది. నాకు ఎంతో నమ్మకం ఉంది. ఇక ఆడియెన్స్ ఎలాంటి రిజల్ట్ ఇస్తారో అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను. నేను ఇందులో డైరెక్టర్ పాత్రలో కనిపిస్తాను. సినిమా ఆద్యంతం ఎంటర్టైన్మెంట్ అద్భుతంగా ఉంటుంది. కామెడీని అందరూ ఎంజాయ్ చేస్తారు. నేను, నా మేనేజర్ సినిమా చూస్తూ బాగా నవ్వుకున్నాం. కొన్ని చోట్ల ఎమోషనల్‌గా ఉంటుంది. మంచి మెసెజ్ ఉన్నా కూడా ఏదో క్లాస్ పీకుతున్నట్టుగా అనిపించదు. ఈ సినిమాలో చూపించినట్టుగా రిలేషన్స్ బయటి ప్రపంచంలో ఉండవు. అలాంటి పరిస్థితి ఏ మహిళకీ రాకూడదు. నాకు రియల్ లైఫ్‌లో వరుణ్ లాంటి మంచి భర్త దొరికారు. ప్రస్తుతం నేను నా భర్త, కొడుకుతో హ్యాపీగా ఉన్నాను. ఈ సినిమా చేస్తున్నప్పుడు నేను ప్రెగ్నెంట్ అని తెలిసింది. అలా అని స్క్రిప్ట్‌లో ఎలాంటి మార్పులు చేయలేదు. కాకపోతే యాక్షన్ సీక్వెన్స్‌లో మార్పులు చేశారు. రామ్ చరణ్ మాకు ఎప్పుడూ సపోర్టివ్‌గానే ఉంటారు. మా కోసం ఆయన ట్రైలర్ రిలీజ్ చేయడం సంతోషంగా అనిపించింది. రామ్ చరణ్ రిలీజ్ చేయడంతో మాకు మరింత రీచ్ వచ్చింది. చిరంజీవి మా అందరినీ ఎంతో ఎంకరేజ్ చేస్తుంటారు. మేం కూడా ఆయనకు ట్రైలర్ చూపించాలని అనుకుంటున్నాం.దేవ్మోహన్ అద్భుతమైన నటుడు. కమల్ హాసన్ 'సతీ లీలావతి'తో పోల్చలేం. కానీ మా సినిమా మాత్రం వినోదాత్మకంగా సాగుతుంది. ఈ చిత్రం ఎంతో రిఫ్రెషింగ్‌గా ఉంటూ పూర్తి వినోదాత్మకంగా ఉంటుంది. నేను, వరుణ్ కలిసి నటించాలని ఉంది. మేమిద్దరం కలిసి నటించాలంటే ఆ కథ కచ్చితంగా చాలా భిన్నంగా ఉండాలి.

# పెద్ది ఎడిటింగ్ వర్క్ పూర్తి

**• 4న విడుదలకు రంగం సిద్ధం**




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ డైరెక్టర్ బుచ్చి బాబు సాన కాంబినేషన్‌లో వస్తున్న పెద్ది గురించి అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఈ చిత్ర ఎడిటింగ్ వర్క్ పూర్తయినట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈ సినిమా అవుట్‌పుట్ చిత్ర బృందం ఎంతో సంతృప్తిగా ఉన్నట్లు సమాచారం. మరోవైపు ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా జూన్ 4న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. జూన్ 4న విడుదల కానున్నప్పటికీ, అంతకంటే ఒకరోజు ముందే అంటే జూన్ 3న భారీ స్థాయిలో ప్రీమియర్ షోలు ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. శివరాజ్ కుమార్, జగపతి బాబు, బోమన్ ఇరానీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్ మరియు సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. ఓవర్సీస్‌లో మే 7 రాత్రి నుంచి 'పెద్ది' అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం కానున్నట్లు నిర్మాణ సంస్థ తెలిపింది. విడుదల తేదీ దగ్గరపడుతుండడంతో టీమ్ ప్రచారం జోరు పెంచింది. తాజాగా సినిమా ఆర్ట్ డైరెక్టర్ అవినాశ్ కొల్లా పాల్గొని, పెద్ది గురించి పలు విశేషాలు పంచుకున్నారు. 'పెద్ది'లో 70-80ల మధ్య విజయనగరం బ్యాక్‌డ్రాప్ ఉంటుందన్నారు. పొలం గట్టుపై కూర్చొని క్రికెట్ చూస్తే ఎలాంటి ఫీలింగ్ కలుగుతుందో.. ఈ సినిమా చూసినా అదే ఫీలింగ్ కలుగుతుందన్నారు. మరోవైపు త్వరలోనే దీని ట్రైలర్ రానున్నట్లు వార్తలు వస్తున్నాయి.

# అగధ టీజర్ విడుదల




కామాక్షి భాస్కర్ల ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'అగధ'. ఎమ్మెస్ రాజు దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. విశ్వంలో ఎన్నో అతీత శక్తులు దాగున్నాయంటూ ప్రారంభమైన ఈ టీజర్ సినిమాపై ఆసక్తి కలిగిస్తోంది. 'అగధ' ముందు ఎవరి ఆటలు సాగవంటూ చెప్పే డైలాగ్ పాత్ర ప్రాధాన్యతను తెలియచేస్తోంది. ప్రతిక్షణం ప్రేక్షకుడికి ఉత్కంఠ కలిగించాలన్నదే తన ప్రయత్నమని డైరెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. విజువల్ ఎఫెక్ట్స్, గెటప్స్, ఆ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ , భయం గొలిపే లొకేషన్లు, విచిత్రమైన ఎక్స్ప్రెషన్స్ , మధ్య మధ్యలో ఆసక్తి రేకెత్తించే డైలాగ్స్ ఆకట్టుకుంటున్నాయి. 'ఆ వీడియోలో నువ్వు ఏం చూసావమ్మా' అని అడిగితే, ఒక అమ్మాయి భయంతో వణికిపోతూ 'అగ్... అగ్... అగధ' అని చెప్పడంతో 'అగధ' అంటే ఎవరు అనే ఆసక్తి కలుగుతుంది. 'అగధ' వచ్చేసిందమ్మా. 'అగధ' ముందు ఎవ్వరి ఆటలు సాగవు. రా... 'అగధా రా'అంటూ వినిపించే డైలాగ్స్ తో టీజర్ తాలూకు ఉత్కంఠ పీక్ లెవెల్ కి చేరినట్టుగా అనిపిస్తుంది. త్వరలో ట్రైలర్ ను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.



# కార్తీతో మ్యాడ్ డైరెక్టర్ మూవీ

తమిళ స్టార్ హీరో కార్తీ, టాలీవుడ్ యంగ్ డైరెక్టర్ కళ్యాణ్ శంకర్ కాంబినేషన్‌లో ఒక సినిమా రాబోతుందనే విషయం తెలిసిందే. తాజాగా ఈ క్రేజీ ప్రాజెక్ట్ హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైనట్లు తెలుస్తుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రం పూజా కార్యక్రమంతో అధికారికంగా పట్టాలెక్కింది. టాలీవుడ్‌లో 'మ్యాడ్' ,'మ్యాడ్ స్క్వేర్' చిత్రాలతో సూపర్ హిట్స్ అందుకున్న దర్శకుడు కళ్యాణ్ శంకర్, ఇప్పుడు హీరో కార్తీతో ఒక భారీ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌ను ఎ÷-లాన్ చేశారు. ఈ సినిమాలో కార్తీ సరసన మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటించబోతుంది. నేడు హైదరాబాద్‌లో జరిగిన ముహూర్తపు వేడుకలో చిత్ర యూనిట్ సభ్యులు మరియు పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నట్లు సమాచారం. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. కార్తీకి తెలుగులో ఉన్న క్రేజ్, కళ్యాణ్ శంకర్ మార్క్ హ్యూమర్ తోడవడంతో ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సందడి చేయడం ఖాయమని ఫ్యాన్స్ భావిస్తున్నారు. త్వరలోనే ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.

# శంబాల డైరెక్టర్‌తో సందీప్ కిషన్ మూవీ

టాలెంటెడ్ నటుడు సందీప్ కిషన్ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు చిత్ర బృందం అదిరిపోయే కానుకను అందించింది. సందీప్ కెరీర్‌లో 33వ చిత్రంగా అత్యంత భారీ స్థాయిలో రూపొందనున్న కొత్త ప్రాజెక్ట్‌ను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇటీవల 'శంబాల' చిత్రంతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు యుగంధర్ ముని ఈ చిత్రానికి దర్శకత్వం వహించబోతున్నాడు. ఇదొక సోషియో-ఫాంటసీ, మైథాలజికల్ అడ్వెంచర్ డ్రామాగా తెరకెక్కనుంది. 'మౌనంగా జన్మించాడు.. కాలాలను జయించేందుకు సిద్ధమయ్యాడు' అనే అర్థం వచ్చేలా విడుదల చేసిన ఈ చిత్ర అనౌన్స్‌మెంట్ పోస్టర్ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది. ఈ పోస్టర్‌లో సింహం ఒక చిన్నారిని చూస్తూ గంభీరంగా కనిపిస్తుండగా, మధ్యలో ఉన్న కత్తి సినిమా నేపథ్యాన్ని ప్రతిబింబిస్తోంది. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రాజశేఖర్ అన్నభిమోజు, మహిధర్ రెడ్డి ఈ పాన్-ఇండియా చిత్రాన్ని అత్యంత భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. తెలుగుతో పాటు తమిళం, హిందీ భాషల్లో కూడా ఈ సినిమా విడుదల కానుంది. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం, ఈ ఏడాది ఆగస్టు నుంచి రెగ్యులర్ షూటింగ్‌కు వెళ్లనుంది.






# ఓటీటీలోకి తిమ్మరాజుపల్లి టీవీ

హీరో కిరణ్ అబ్బవరం నిర్మించిన చిత్రం 'తిమ్మరాజుపల్లి టీవీ'. సాయితేజ్, వేద జలంధర్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా ఇటీవల విడుదలై అందరికీ బాల్యంలోని జ్ఞాపకాలను గుర్తుచేసింది. ఇప్పుడీ చిత్రం ఓటీటీ ప్రేక్షకుల ముందుకువచ్చేందుకు సిద్ధమైంది. మే 15 నుంచి ఆహా వేదికగా స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని అధికారికంగా తెలుపుతూ ఆహా పోస్టర్ విడుదల చేసింది. కొత్త నటీనటులను పరిచయం చేస్తూ వి.మునిరాజ్ ఈ సినిమాను తెరకెక్కించారు. టీవీలు అప్పుడప్పుడే ఊళ్లలోకి ప్రవేశిస్తున్న 90వ దశకం. తిమ్మరాజుపల్లి అనే పల్లెటూళ్లో జరిగే కథ ఇది. శివరాత్రి వచ్చిందంటే ఊరి వాళ్లంతా కలిసికట్టుగా చందాలేసుకుని పండగ ఘనంగా జరిపించడం.. ఆ సాయంత్రం అ÷-దదెకి తెచ్చుకున్న టీవీలో కొత్త సినిమాలు చూసి ఆనందించడం పరిపాటి. అలాంటి ఊళ్లోకి తొలిసారి సొంతంగా ఓ టీవీ కొనుక్కుని తెచ్చుకుంటాడు రాజప్ప (ప్రదీప్ కొ÷-టటె). ఆ ఊళ్లో చిల్లర దొంగతనాలు చేస్తూ గడిపేసే సతీష్ (సాయితేజ్) కూడా టీవీ చూడటానికని వచ్చి.. రాజప్ప చెల్లి శారద (వేద జలంధర్)తో ప్రేమాయణం సాగిస్తుంటాడు. ఓసారి ఈ ప్రేమ విషయం రాజప్పకి తెలియడంతో పెద్ద గొడవ జరుగుతుంది. సతీష్‌ని తీవ్రంగా అవమానించడంతో.. 'ఏ టీవీని చూసైతే విర్రవీగుతున్నావో దాన్ని లేకుండా చేస్తాన'ని సవాల్ విసురుతాడు. సరిగ్గా అదేరోజు రాత్రి రాజప్ప ఇంట్లో టీవీ దొంగతనం జరగడంతో ఆ నింద సతీష్‌పై పడుతుంది. మరి ఆ తర్వాత ఏమైంది అన్నది మిగిలిన కథ.